teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 418 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 30 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## డీఎస్సీ పరీక్షల షెడ్యూలును ప్రకటన విడుదల

### జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు

### తొలిసారిగా సీబీఆర్‌టీ విధానంలో రెండు షిఫ్టుల్లో నిర్వహణ

తెలంగాణ బ్యూరో, జూన్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 11వేల 062 టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షల షెడ్యూలును ప్రకటించింది. దీనిప్రకారం జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) విధానంలో

మిగతా 2 లో






## హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలి

### అవసరమైన చర్యలకు అధికారులకు సీఎం ఆదేశాలు జారీ

వరంగల్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌తో పాటు సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం

మిగతా 2 లో




# జిల్లా, మండల పరిషత్ లలో "తప్పని" ప్రత్యేక పాలన

### జూలై 4తో ముగియనున్న పరిషత్ పాలకమండల్ల పదవీకాలం

పరిషత్ ల పాలనకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలు

నియామకాలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు

జూలై 5 నాటికీ పాలనాధికారుల నియామకాలకు కసరత్తు




తెలంగాణ బ్యూరో, జూన్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక పాలనా ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. కాగా మండల, జిల్లా స్థాయిలలో కూడా ఇదే పరిస్థితి నెలకొననుంది. కారణం, జిల్లా మరియు మండల పరిషత్ లలో వచ్చే నెల జూలై 4తో రాష్ట్రంలో 32 జిల్లాపరిషత్లు, 538 మండల పరిషత్ పాలకమండల్లలో పదవీకాలం ముగియబోతుంది. పదవికాలం ముగుస్తుండడంతో ఇప్పటికిప్పుడు

మిగతా 2 లో

మీ సేవ
సులభంగా, వేగంగా

## మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయం

మహిళా సంఘాలకు మంజూరు చేయనున్న కేంద్రాలు

.. వివరాలు 2లో

75 వన మహోత్సవం

## హరితహారాన్ని వన మహోత్సవంగా మారుస్తూ నిర్ణయం

సంబంధించిన లోగోను ప్రభుత్వం ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

.. వివరాలు 2లో




## ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు మరోసారి అవకాశం

### మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశాలు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన

### విద్యార్థులకు రాష్ట్ర మంత్రి సీతక్క సూచనలు

హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యార్థులకు మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. 5 నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రవేశాలు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 12 నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ప్రవేశ ద్వారా ఎస్సీ గురుకులాల్లోని మిగిలిన సీట్లను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. గురుకులాల్లో పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. కాగా, ఎస్సీ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీకి ప్రభుత్వం గతంలోనే పరీక్ష నిర్వహించింది. ఫస్ట్ ఫేజ్లో కొన్ని సీట్లు మిగిలిపోవడంతో వాటిని భర్తీ చేసేందుకు తాజాగా విద్యార్థులకు మరో అవకాశం కల్పించింది.




## టీజీఎన్‌పీడీసీఎల్ మొత్తం సమాచారం ఒకే చోట

### డ్యాష్‌బోర్డు అప్లికేషన్ డెవలప్‌మెంట్‌కు సన్నాహాలు

### సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి వెల్లడి

హన్మకొండ, జూన్ 29 (తీన్మార్ న్యూస్): టీజీఎన్‌పీడీసీఎల్ సమాచారం మొత్తాన్ని ఒకే చోట అందించేందుకు డ్యాష్‌బోర్డు అప్లికేషన్‌ను డెవలప్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చెప్పారు. యుటిలిటీ ఆపరేషన్ సెంటర్‌పై ఫ్లూయంట్ గ్రిడ్ కంపెనీ ప్రతినిధులతో హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో బిల్లింగ్, కలెక్షన్,

మిగతా 2 లో

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నుంచి బుధవారం వరకు బలమైన, స్థిరమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్,

మిగతా 2 లో



## ఆర్ఆర్ఆర్ ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం రాష్ట్రానికి రానున్న ఎన్‌హెచ్‌ఏ కమిటీ

### రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

రీజనల్ రింగ్ రోడ్డు ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం జులై మొదటి వారంలో రాష్ట్రానికి నేషనల్ హైవే అథారిటీ కమిటీ వస్తోందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం అన్ని అంశాలతో అధికార యంత్రంగం సిద్ధంగా ఉండాలని అధికారులను మంత్రి సూచించారు.

హైదరాబాద్, జూన్ 2024 (తీన్మార్ న్యూస్): న్యాక్‌లో జాతీయ రహదారులపై శుక్రవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రీజనల్ రింగ్ రోడ్డు, ఎన్‌హెచ్-65, మన్నెగూడ, ఆర్మూర్-మంచిర్యాల జాతీయ రహదారులపై చర్చించారు. మన్నెగూడ రహదారికి మార్గం సుగమం చేసేందుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్

మిగతా 2 లో



## కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి విధిస్తూ కోర్ట్ తీర్పు

.. వివరాలు 2లో



## దేశవ్యాప్త బంద్‌కు జులై 4న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ పిలుపు

### నీట్, యూజీసీ నెట్ పేపర్ లీక్‌కు నిరసనకు నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జూన్ 29 (తీన్మార్ న్యూస్): నీట్, యూజీసీ నెట్ పేపర్ లీక్ను నిరసిస్తూ జులై 4న దేశవ్యాప్తంగా విద్యార్థులు బంద్ను పాటించాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిస్వాస్ ప్రకటన విడుదల చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో

మిగతా 2 లో

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ భర్తీ ప్రక్రియకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

### జులై 4 నుంచి 8 వరకు తేదీలను ప్రకటించిన టీజీపీఎస్సీ



హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. జులై 4 నుంచి 8వ తేదీ వరకు టీజీపీఎస్సీ కార్యాలయంలో ఎంపిక చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని

మిగతా 2 లో



## ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### రోజుకు వెయ్యి పెండింగ్ ధరఖాస్తులు పరిష్కరించాలి

### కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన సీసీఎల్ఏ కమిషనర్

హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోజుకు వెయ్యి పెండింగ్ ధరఖాస్తులు పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు సూచించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 2 లో

# మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయం




హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): మీ-సేవ కేంద్రాలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రయివేట్ కు చెందిన వందలాది సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా శక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని మంజూరు చేయనుంది. కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను తాజాగా ఆదేశించింది. పంద్రాగస్టు నాటికి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4,524 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు ఉండగా వేయిన్నర వరకే గ్రామాల్లో ఉన్నాయి. ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు, చెల్లింపులు సహా 150కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రయివేట్ కార్యకర్తల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది.

# హరితహారాన్ని వన మహోత్సవంగా మారుస్తూ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇప్పటి వరకు అమల్లో ఉన్న హరితహారం కార్యక్రమాన్ని వన మహోత్సవంగా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించిన లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ రూపొందించిన ఈ లోగోను ముఖ్యమంత్రి ఆమోదించారు. వర్షా కాలం ప్రారంభమైన నేపథ్యంలో పట్టణ, పల్లె ప్రాంతాల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఓ ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. నిజానికి వన మహోత్సవం పేరు గతంలోనే ఉండేది. 1950లో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అయితే 75 సంవత్సరాలు పూర్తిచే సుకుంటున్న నేపథ్యంలో తాజా కార్యక్రమానికి వజ్రోత్సవ వన మహోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తపేరు పెట్టింది. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా మొక్కలు నాటడంతో పాటు, నాటిన మొక్కల సంరక్షణకు సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి విధిస్తూ కోర్ట్ తీర్పు

న్యూ ఢిల్లీ, జూన్ 29 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ కు కోర్టులో గట్టి షాక్ తగిలింది. లిక్కర్ పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ కోర్టు శనివారం సీబీఐ అభ్యర్థనను స్వీకరించింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి విధిస్తున్నట్టు వెల్లడించింది. మూడు రోజుల పాటు ఆయనను విచారించిన సీబీఐ అధికారులు శనివారం నాడు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు కేసుకు సంబంధించి తీర్పు రిజర్వ్ చేస్తూ 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

# టీజీఎన్‌పీడీసీఎల్ మొత్తం సమాచారం ఒకే చోట

**మొదటి పేజీ తరువాయి**

అంతరాయాలు, ఫిర్యాదుల వివరాలకు సంబంధించి ఒకే చోట పూర్తి సమాచారం తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని ద్వారా వర్క్ ఫోర్స్‌మేనేజ్‌మెంట్, అవుట్ ఏజ్ మేనేజ్‌మెంట్ సిస్టం, డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్, వినియోగదారుల పోర్టల్, సిటిజన్ మేనేజ్‌మెంట్, మీటర్ డేటా, అస్సెట్ మేనేజ్‌మెంట్ వంటి వివరాలు తెలుసుకునే వీలు ఉంటుందన్నారు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్‌ను సైతం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షాలు



**మొదటి పేజీ తరువాయి**

మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. వాయువ్య, పశ్చిమ మంధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరం వద్ద వాయువ్య బంగాళాఖతంలో అల్పపీడనం ఏర్పడిందని.. ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ భర్తీ ప్రక్రియకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీ నుంచి 8 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. జులై 3వ తేదీ నుంచి ఆప్షన్స్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. గతేడాది జులై నెలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి రాత పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను హైదరాబాద్‌లోని రెండు కేంద్రాల్లో నిర్వహించారు. క్లాస్-ఏలో 170, క్లాస్-బీలో 15 ఉద్యోగాలకు 1,172 మంది దరఖాస్తు చేసుకొన్నారు. క్లాస్-ఏ ఉద్యోగాలకు ఉదయం పేపర్-1 పరీక్షకు 835 మంది హాజరయ్యారు. పేపర్-2ను 810 మంది రాశారు. క్లాస్-బీ ఉద్యోగాల నియామక పరీక్షకు 103 మంది హాజరయ్యారు

# జిల్లా, మండల పరిషత్‌లలో "తప్పని" ప్రత్యేక పాలన

**మొదటి పేజీ తరువాయి**




ఎన్నికలు జరిపే అవకాశంలేకపోవడంతో రోజువారీ కార్యక్రమాల కొనసాగింపునకు వీలుగా ప్రత్యేక పాలనకు స్పెషల్ ఆఫీసర్లను నియమించనున్నారు. మెజారిటీ జెడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు బీఆర్‌ఎస్కు చెందినవారే ఉండటంతో ఎన్నికలు జరిగేదాకా పాత పాలక మండళ్లనే కొనసాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేనట్టు సమాచారం. ఈ నేపథ్యంలో స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తగిన చర్యలకు సన్నాహాలు చేస్తోంది. జూలై 5 నాటికీ ఈ ప్రత్యేక పాలనా నియామకాల కసరత్తు పూర్తిచేసి, పీఆర్, రెవెన్యూ, మున్సిపల్, విద్య, వైద్య, ఆరోగ్య శాఖల నుంచి ఉద్యోగుల హోదాలకు అనుగుణంగా ప్రత్యేక అధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. గత ఫిబ్రవరి 1తో రాష్ట్రవ్యాప్తంగా 12,751 గ్రామ పంచాయతీల కాలపరిమితి ముగిసింది. మరుసటి రోజు నుంచే పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన మొదలైంది. ఐతే.. గతంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక, మండల, జిల్లాపరిషత్ ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించినప్పటికీ, కారణాలు ఏవైనప్పటికి, ప్రకటన అంశాలపై, ఎన్నికల అంశాలపై నేటికీ స్పష్టత లేకపోవడంతో నేటి వరకు గ్రామపంచాయతీలు కొనసాగుతున్న ప్రత్యేక పాలన జులై 4 తర్వాత జిల్లా, మండల పరిషత్ లలో కూడా ప్రారంభంకానున్నది.

# హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీఎం ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని సూచించిన సీఎం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్ టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు సీఎం. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.




వరంగల్ నగర అభివృద్ధిపై ఇక నుంచి ప్రతీ 20రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. వరంగల్ లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# డీఎస్సీ పరీక్షల షెడ్యూలును ప్రకటన విడుదల

**మొదటి పేజీ తరువాయి**

రోజుకు రెండు షిఫ్టుల్లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. దరఖాస్తుల గడువు ఈ నెల 20తో ముగిసింది. ఈ పోస్టులకు మొత్తం 2.79 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

**పరీక్షల షెడ్యూలు**

- జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, రెండో షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహిస్తారు.
- జులై 19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష.
- జులై 20న ఎస్జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు
- జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష
- జులై 23న సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరీక్ష.
- జులై 24న స్కూల్ అసిస్టెంట్ - బయలాజికల్ సైన్స్ పరీక్ష.
- జులై 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ, మరాఠీ పరీక్షలు.
- జులై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష.
- జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష.
- ఆగస్టు 5 వరకు మిగతా పరీక్షలను నిర్వహించనున్నారు.

# ఆర్‌ఆర్‌ఆర్ ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం రాష్ట్రానికి రానున్న ఎన్హెచ్‌ఏ కమిటీ

**మొదటి పేజీ తరువాయి**

ఆదేశానుసారం 915 చెట్లను రీ లొకేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టు సంస్థ 300 చెట్లను రీ లొకేట్ చేసేందుకు సిద్ధంగా ఉందని, మిగతా 615 చెట్లను అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ అధికారులు రీ లొకేట్ చెయ్యాల్సి ఉందన్నారు. దీన్ని వెంటనే ప్రారంభించాలని ఎన్‌హెచ్ ఆర్వో రజాక్‌ను మంత్రి ఆదేశించారు. హైదరాబాద్- విజయవాడ హైవేని గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్-ఘట్కేసర్ ఫ్లైఓవర్ పనులకు ఆగస్టులో కొత్త టెండర్స్ పిలుస్తామన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ కోసం భూసేకరణ, పనులను వేగవంతం చేయాలని సూచించారు. నగర్-మల్కాపూర్ 6 లైన్ పనులకు అడ్డుగా ఉన్న వాటర్ లేన్, ట్రాన్స్కో అధికారులతో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. వారంలో సమస్యలు అన్ని కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌హెచ్-645ను గ్రీన్ ఫీల్డ్ హైవేగా నిర్మించేందుకు డీపీఆర్ కూడా సిద్ధంగా ఉందని తెలిపిన మంత్రి ఆర్‌ఆర్‌ఆర్ విషయంలో మరింత చురుగ్గా పనులు చేయాలని అన్నారు. ఒక్క ఆర్‌ఆర్‌ఆర్ పనులు ప్రారంభమైతే రాష్ట్రానికి ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు, డిస్నీ ల్యాండ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు, ట్రాన్స్‌పోర్ట్ హబ్‌లు, పారిశ్రామిక కారిడార్లు ఏర్పడి రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. ఇక ఆర్మూర్-మంచిర్యాల్ జాతీయ రహదారి కోసం 630 హెక్టార్ల భూమి కావల్సి ఉండగా ఇప్పటికే 530 హెక్టార్లు సేకరించామని చెప్పిన అధికారులు మిగతా పనులను ఈ నెలలో పూర్తి చేస్తామని మంత్రికి వివరించారు. వీటితో పాటు ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లై ఓవర్ పనులపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాల మేరకు టెండర్లు ఫోర్ క్లోజ్ చేసి కొత్త టెండర్లు పిలుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తగా సంస్థలను ఖరారు చేసి ఫ్లైఓవర్ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎల్బీనగర్-మల్కాపూర్ రోడ్డులో మన్నెగూడ వద్ద ప్రమాదకరంగా ఉన్న మలుపు వద్ద నిర్మించాల్సిన బ్రిడ్జి సమస్యల గురించి మంత్రికి అధికారులు వివరించగా పరిష్కారం హామీ ఇచ్చారు. మనం నిర్మించే ప్రతీ రోడ్డు ప్రజలకు ఉపయోగపడాలని రోజు పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో పోతున్న అమాయకుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ప్రభుత్వం నిర్మించాల్సిన రోడ్డు మూలంగా ప్రజల ప్రాణాలు పోతే ఇక ప్రభుత్వం ఉండి ఎందుకని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సెక్రటరీ హరీష్, ఐఏఎస్, ఎన్‌హెచ్‌ఆర్‌వో రజాక్, ఇతర అధికారులు పాల్గొన్నారు ప్రజల ప్రాణాలు పోతుంటే నిర్లక్ష్యం తగదని అధికారులకు మంత్రి సూచించారు. వేగంగా పనులు చేస్తే ప్రజల మన్ననలు పొందవచ్చన్నారు.

# కాళేశ్వరం న్యాయ కమిషన్ గడువు మరో 2 నెలలు పొడిగింపు

హైదరాబాద్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కాళేశ్వరం న్యాయ కమిషన్ గడువును ప్రభుత్వం మరో 2 నెలలు పొడిగించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై విచారణ గడువు రేపటితో ముగియనుండగా, ఆగస్టు 31 వరకు అవకాశమిచ్చింది. కాగా ఘోష్ ఆదేశాల మేరకు ప్రాజెక్టుకు సంబంధించిన ఈఎన్సీ లు, సిఈ లు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు దాదాపు 60 మంది సీల్డ్ కవర్లలో అఫిడవిట్లు దాఖలు చేశారు.

# ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మొదటి పేజీ తరువాయి**

సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు వెయ్యికి తగ్గకుండా పెండింగ్ లోఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కారించాలని, ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సక్సెషన్, పెండింగ్, మ్యుటేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# దేశవ్యాప్త బంద్ కు జులై 4న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ పిలుపు

**మొదటి పేజీ తరువాయి**

తన అసమర్థతను ప్రదర్శిం చిందని, తీవ్ర అవకతవకలు, వ్యత్యాసాలతో నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసిందని తెలిపారు. జూన్ 4న ప్రకటించిన నీట్-యూజీ పరీక్ష ఫలితాలు పారదర్శకతకు విరుద్ధంగా ఉన్నాయని, పేపర్ లీక్ల ఫిర్యాదులు వెల్లువెత్తా యని పేర్కొన్నారు. దాని తరువాత లక్షలాది మంది విద్యార్థులు హాజరైన యూజీసీ నెట్ పరీక్షను పేపర్ లీక్ కారణంగా పరీక్ష తరువాత రద్దు చేశారని తెలిపారు. దీంతో వచ్చే వారంలో షెడ్యూల్ చేసే సీఎస్ఐఆర్ నెట్ను ఎన్టీఏ వాయిదా వేసిందని ఈ జాప్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారని పేర్కొ న్నారు. అంతేకాక నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినే షన్ ఫర్ మెడికల్ సైన్సెస్ (ఎన్బీఈ) నేరుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కింద కూడా పేపర్ లీకేజీలు, అక్రమాలకు సంబంధించిన ఎపిసోడ్ లను పేర్కొంటూ చివరి నిమిషంలో నీట్-పీజీ ప్రవేశ పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయిం చిందని పేర్కొన్నారు.

సీయూఈటీ, నీట్వంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రయివేటీకరించడాన్ని, కోచింగ్ సెంటర్ల సంస్కృతిని పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తున్నా యని, అట్టడుగు విద్యార్థులకు విద్య అందుబాటులో లేకుండా చేసిందని, దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 'వన్ నేషన్, వన్ ఎగ్జామ్' అనే ముసుగులో మొత్తం పరీక్షా వ్యవస్థ కుప్పకూలిందని, విద్యార్థుల విద్యా భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) 25 మంది కంటే తక్కువ శాశ్వత సిబ్బందితో 25 పరీక్షలను నిర్వహిస్తుందని, అందువల్లే ఇలాంటి ఘటనలు ఉత్పన్నం అవుతున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితిని గుర్తించకుండా, కొంత మంది వ్యక్తులపై నిందలు మోపడంతో కేంద్ర విద్యా శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్టీఏ, విద్యా మంత్రిత్వ శాఖ వైఫల్యానికి పూర్తిగా అసమర్థులని, అసమర్థులైన ఆర్ఎస్ఎస్ సభ్యులతో పని చేయడమే ఇందుకు కారణమని చెప్పారు. ఉన్నత విద్యలో మాత్రమే కాకుండా, పాఠశాల విద్య పరిస్థితి దారుణంగా ఉందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో గత దశాబ్ద కాలంలో సంబంధిత శాఖలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గడం, ఉపాధ్యాయుల కొరత, స్థూల నమోదు నిష్పత్తి తగ్గాయని పేర్కొన్నారు. '2018-19, 2021-22 మధ్య దేశంలో మొత్తం పాఠశాలల సంఖ్య 15,51,000 నుండి 14,89,115కి తగ్గాయి. 61,885 పాఠశాలలు మూసివేశారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గుదల, మరోవైపు ప్రయివేట్ పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. ఇది అట్టడుగు వర్గాలకు పెద్ద ప్రశ్నగా మారింది' అని తెలిపారు. ఈ పరిస్థితిలో దేశంలో విద్య, ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జూలై 4న దేశవ్యాప్త బంద్ను నిర్వహించనుందని, విద్యార్థులు తరగతులను బహిష్కరిస్తారని, ప్రతి రాష్ట్రం, దేశ రాజధానిలో మార్చ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ బంద్లో విద్యార్థి లోకం పాల్గొనాలని పిలుపు నిచ్చారు.



**భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్లు**

1. ఎన్టీఏ వ్యవస్థను రద్దు చేయాలి
2. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.
3. ఇటీవల నీట్, యూజీసీ నెట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి.
4. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.
5. ఇప్పటికే ఉన్న అడ్మిషన్ విధానాలను కేంద్రీకృత ప్రవేశ పరీక్షలతో భర్తీ చేసే ప్రయత్నాల నుంచి ఉపసంహరించుకోవాలి.
6. టీఐఎస్ఎస్ ముంబయి, ఐఐటీ ముంబయి నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వరకు - విద్యార్థి సంఘ నేతలపై వేట, యూనివర్శిటీల్లో స్వేచ్ఛా వ్యక్తీకరణ, ప్రజాస్వామ్యాన్ని అణచివేయడాన్ని ఆపాలి.
7. పాఠశాలల మూసివేతను ఆపాలి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పాలన కంటే రాజకీయ కక్షలే ప్రధానమా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకొని పాలిస్తున్నారంటే దానికి ప్రజాస్వామ్య ఓటింగ్ విధానం(సివిల్ సొసైటీ) కీలకం. కానీ, అధికారాన్ని చేపట్టిన తర్వాత సివిల్ సొసైటీని, సాధారణ పరిపాలన విధానాన్ని పూర్తిగా పక్కన పెట్టి తమ రాజకీయ లబ్ధికి ఉపయోగపడే వ్యవస్థను రూపొందించుకుంటున్న విషయాన్ని అందరూ గమనించాలి.గత ప్రభుత్వాలు చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ప్రజలు ఒక రాజకీయ పార్టీని దించేసి, మరొక పార్టీ పరిపాలనకు అవకాశం కల్పిస్తున్నారు. సివిల్ సొసైటీ సాధారణ పరిపాలన వ్యవహా రాలు నిర్వాణ విధానం అమలు చేసిన రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. కాబట్టి ప్రజాభీష్టం మేరకు పరిపాలన ఉండాలి. సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా గ్రామీణ జీవన వ్యవస్థ, ఆర్థిక బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, వ్యవసాయ రంగం, పారిశ్రామిక గ్రామీణ అభివృద్ధి, ఉపాధి కల్పన వంటి రంగాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించాలి. ముఖ్యంగా పెరుగుతున్న ధరల నియంత్రణ, ద్రవ్యోల్బణం కట్టడి వంటి చర్యలకు సాధారణ పరిపాలన వ్యవహారాలుగా గుర్తిస్తారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టడంలో ఉన్న శ్రద్ధ సాధారణ పరిపాలన వ్యవహారాలపై ప్రస్తుతం ఉండడం లేదు.పరిపాలన అంటే ప్రగల్భాలు పలకడం, వాగ్దానాలు చేయడం, హామీలు ఇవ్వడం, ఇష్టం ఉన్నట్టుగా రాయితీలు ప్రకటించడం, ఆచరణకు సాధ్యం కాని వరాలు కుమ్మరించడం కానే కాదు. అది అత్యాశ. అంతేకాదు అధికారానికి రావడం కోసం చేస్తున్న పెనుగులాట. మరో రకంగా ప్రజలను, ప్రజాస్వామికవాదులను చేస్తున్న మోసం. ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలంటే ప్రధానమంత్రి మోదీ గతంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో గతంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాల భూమి ఉచితంగా ఇస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీలు నీటిమూటలే. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో హామీలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి జర్నలిస్టులు, ప్రతిపక్షాలు, స్వపక్షాలను కూడా వంచించింది. ఇప్పుడు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఎనలేనటువంటి హామీలు వాగ్ధానాలు ఇచ్చి ప్రతిపక్షాల ఆగ్రహానికి వెనువెంటనే గురైంది. అందుకే, ఇదంతా పరిపాలనలో భాగం కానే కాదు. ఇది కేవలం ఎన్నికల డ్రామా. ప్రజలను మోసం చేసే విధానం. పరిపాలనకు వికృత రూపమే ఈ హామీలు. ఇవి పరిపాలనలో భాగం కానేకాదు. పాలకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి గుణపాఠం తెచ్చుకొని హామీలను మానుకొని వాగ్ధానాలకు తెర దించాలి. అభివృద్ధి ఫలాలు సమాజం యావత్తు అనుభవించే విధంగా నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలను చేపట్టడం పరిపాల నలో ప్రధానమైన ఘట్టం. వంతెనలు, ప్రాజెక్టులు, కాలువలు, నిర్మాణాలు, గృహ వసతి, పట్టణాలు, నగరాలు, పరిశ్రమలు, పారిశ్రామిక కేంద్రాలు నిర్మించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడంతోపాటు ప్రజలందరికీ మహోన్నతమైనటువంటి సౌకర్యాలు అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ వైపుగా దృష్టి సారించిన ప్రభుత్వమే నిజమైనటువంటి సమయ స్ఫూర్తి గల ప్రభుత్వం అవుతుంది. దారిద్ర్య రేఖ దిగువన గల వర్గాలను మానవాభివృద్ధి క్రమంలో చేర్చడానికి ఆదాయ ప్రాతిపదిక మీద సమానత్వాన్ని సాధించే క్రమంలో పేద వర్గాలకు ఊరట కల్పించవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో పేదలకు పన్ను నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు సంపన్న వర్గాలకు పురోగమి పన్ను విధించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకోవాలి. ఇది సత్తా గల ప్రభుత్వాలకే సాధ్యం. ముందుగా భూమిలేని పేద వర్గాలు, రెక్కాడితే కానీ డొక్కాడని నిరు పేదలు, వలస కార్మికులు, చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆ వర్గ ప్రయోజనం కోసం వారిని సర్వే చేసి ఆయా సంస్థల్లో పనిచేస్తున్న వారి డేటాను సమీకరించి సంస్థ పరంగానూ, ప్రభుత్వ పరంగానూ అవకాశాలను మెరుగుపరచడం కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వాల యొక్క బాధ్యత.ఈ దేశ సంపద ప్రజలందరికీ చెందాల్సినది పోయి కొద్ది సంపన్న కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉండడం రాజ్యాంగ రీత్యా దుర్మార్గం. అందుకు ఈ స్థితికి కారకులైన పాలకులకు ఎంత కఠిన శిక్ష విధించినా తప్పులేదు. 77 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పరిపాలనలో ప్రస్తుతం దేశ సంపద 40 శాతం ఒక్క శాతం సంపన్న వర్గాల చేతిలో ఉన్నదంటే దానికి పాలకులు బాధ్యులు కాదా. ఈ అసమానతలు, అంతరా లను కొనసాగించాలని చూస్తున్నటువంటి ఆగంతకులైనటువంటి పాలకులకు కఠిన శిక్ష విధించాల్సిందే. రాజ్యాంగం అందుకు అనుమతించి సర్వోన్నత న్యాయస్థానం శిక్ష విధించాలి. గత 10 ఏళ్లలో దేశంలో 14 లక్షల కోట్ల మొండి బకాయిలను రద్దుచేసి కేంద్రం పెట్టుబడిదారులకు వంత పాడితే ఇటీవల బడ్జెట్లో కేంద్రం సంపన్న వర్గాల యొక్క పన్ను రాయితీని ప్రకటించడం ద్వారా సంపన్న వర్గాలకు ఊడిగం చేయడమే కాదు అసమానతలను మరింత పెంచి పోషించడం. ఇది ప్రజాస్వామ్య విరుద్ధం. అంతేకాదు, అశాంతికి, పోరాటాలకు, వర్గ సంఘర్షణకు దారితీ స్తుందని సోయి లేకపోతే ఎలా? ఇప్పటికీ 15 శాతం జనాభా దారిద్ర్య రేఖ దిగువన జీవిస్తుంటే పేదరికం, ఉపాధి అవకాశాల లేమి కారణంగా కోట్లాది ప్రజానీకం రెండవ శ్రేణి పౌరులుగా అనాథలుగా జీవిస్తుంటే పాలకులకు ఇసుమంత కూడా రోషం లేకపోతే ఎలా? ఆసమానతలు అంతరాలను నిర్మూలించే క్రమంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించడం ద్వారా దేశ సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేసే క్రమంలో ఉదాత్తమైనటువంటి నిర్ణయాలను తీసుకోవడమే నిజమైన పాలన. లేకుంటే ఆ పరిపాలన ప్రజల చేతిలో బలి కాక తప్పదు.మానవాభివృద్ధి ప్రభుత్వ బాధ్యత.కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ, చదువు, వైద్యం, విద్యుత్ శక్తి, ఇతర అవసరాలను సమకూర్చుకోలేనటువంటి దుస్థితిలో కోట్ల కుటుంబాలు ఈ దేశంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అందుకే, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ అమర్త్యసేన్ కనీస అవసరాలను తీర్చుకోగలిగిన మానవాభివృద్ధిని సాధించకపోతే ఆ ప్రభుత్వానికి అర్థం లేదు, అది పరిపాలన కానే కాదు అని నిష్కర్షగా విమర్శించిన తీరు పాలకులకు గుర్తు రాకపోతే ఎలా? అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు మరొక చోట. భవనాలు, ఆస్తులు, అంతస్తులు ఒకచోట, బక చిక్కిన డొక్కలు, మాడిన మనుషులు మరొకచోట. ఇంత దౌర్భాగ్యమైనటువంటి వివక్షత ఈ దేశంలో కొనసాగుతుంటే ఇది మానవాభివృద్ధి ఎలా అవుతుంది? కనీస అవసరాలకు కూడా నోచనటువంటి కోట్లాది మందిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి కూడా మనసొప్పని పాలకులకు కఠిన శిక్ష విధించాల్సిందే. అవసరాలను గుర్తించడం, ఆదాయ మార్గాలను సమకూర్చడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, ప్రజా సంపదను, పేద వర్గాలకు వివిధ రూపాలలో సమకూర్చడం ద్వారా ఆ కుటుంబాలను జన జీవన స్రవంతిలోకి తీసుకురావడం ద్వారా మానవాభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుంది. ఆర్థిక వేత్తలు సామాజిక వేత్తలు, సామాజిక నిపుణుల సహకారాన్ని పరిశీలించకుండా ఒంటెద్దు పోకడలో వ్యవహరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా ప్రజల చేతిలో పరాభవాన్ని

# చినుకు పడదు రైతన్నకు చింత తీరదు

- మేఘాలతోనే ఊరిస్తున్న వరుణుడు
- కరుణించని వరుణుడు రైతన్న ఎదురుచూపులు
- నెలలో కురిసిన వర్షాలతో తొలకరి సాగుకు సన్నద్ధం
- కొన్నిచోట్ల విత్తనం మరికొన్ని చోట్ల దుక్కులు
- వాడుముఖం పట్టిన తొలకరి పైర్లు
- చినుకమ్మా...వాన చినుకమ్మా చినుకుల జాడ ఏదమ్మా
- వానదేవుడు ముఖం చాటేయడంతో రైతులకు నిరాశే
- చినుకు జాడలేక అల్లాడుతున్న రైతన్న..!!
- రుతుపవనాలొచ్చినా కురవని మేఘం..! చినుకు జాడకోసం రైతుల ఎదురు చూపు..!!
- అప్పులతో విత్తనాలు ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతన్న
- ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురుచూపులు
- చినుకు పడితే పంట సాగు కోసం రైతన్న సిద్ధం
- విత్తనాలు వేసినవారు ఆందోళన
- జిలాల్లో అలముకున్న కరువు మేఘాలు






మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 29(తీన్మార్ న్యూస్): వానాకాలంలో రైతన్న వర్షాల కోసం ఎదిరిచూస్తున్నాడు. కొన్ని రోజులుగా మేఘాలు మురిపిస్తున్నప్పటికీ చినుకు మాత్రం పడడంలేదు, జిల్లా రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. గత నెలాఖరులో విస్తారంగా కురిసిన వర్షాలతో తొలకరి సాగుపై అందరిలో కొండంత ఆశ నెలకొంది. కొన్ని ప్రాంతాల రైతులు సాగుకు వీలుగా దుక్కుల దున్నకం చేపట్టగా మరికొన్ని ప్రాంతాల వారు ఏకంగా విత్తనాలు కూడా వేశారు. అయితే రోజులుగా జిల్లాలో చినుకు జాడ లేకపోగా మృగశిర కార్తెలోనూ ఎండలు మండిపోతున్నాయి. ఈ వాతావరణంతో తొలకరి సాగు కోసం ఇప్పటికే దున్నకం చేసిన భూములు ఎండిపోయాయి. తొలకరి వర్షాలు కురుస్తాయన్న ఆశతో రైతులు జూన్ మొదటి వారం నుంచి పత్తి, ఆముదం, కందులు, జొన్నలు, వివిధ రకాల విత్తనాలు విత్తారు. రోజులు గడిచినా వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వర్షం కురిసినా మొలకెత్తే అవకాశం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షాలు కురియడంతో రైతులు ముందుగాస్తుగానే దుక్కులు సిద్ధం చేశారు. విత్తనాలు నాటి తొలకరి వర్షం కురియగానే మొలకెత్తుతాయని ఆశించిన రైతులకు వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మళ్ళీ విత్తుకోవాల్సిన పరిస్థితులు వున్నాయని రైతులు అంటున్నారు. ఉదయం సాయంత్రం వేళ మబ్బులు రైతులను ఊరిస్తున్నాయి ఏరువాక పున్నమి దాటినా తొలకరి చినుకు జాడలేదు. అరకొరగా అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు విత్తనాలు చల్లినా వేడికి సరిగా మొలకరాదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. రుతుపవన వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురుస్తాయన్న ఆశతో రైతులు ఉన్నప్పటికీ నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా లేకపోవడంతో రైతుల్లో ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. ఎండ తీవ్రత మూలంగా నేటికీ నేలలో వేడి తీవ్రత తగ్గలేదు.వానమ్మా.. వానమ్మా ఒక్కసారన్నా వచ్చిపోవే వానమ్మా చినుకు జాడలేక అల్లాడుతున్న రైతన్నలు.వరుణుడు కరుణించక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా చిరు జల్లులే కురుస్తుండడంతో దిగాలు చెందుతున్నారు. తొలకరి పలకరింపునకు ఆకాశంవైపు చూస్తున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమై 20 రోజులు దాటినా చినుకు కోసం రైతన్న ఆకాశం వైపు చూడాల్సి వస్తోంది. వర్షాకాలం ప్రారంభమైంది. ఇప్పటికి ఒక్క పెద్ద వర్షం రాకపోవడంతో రైతన్న ఆందోళన చెందుతున్నారు. వారం రోజులుగా మేఘాలు ఊరిస్తున్న చిరు జల్లులకే పరిమితమవుతుంది. పూర్తి స్థాయిలో విత్తనాలు విత్తుకునేందుకు సరిపడా వర్షం కురవడం లేదు. ఇప్పటికే రైతులు విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నారు. అవసరం లేనప్పుడు తన ప్రతాపాన్ని చూపించుట, నైరుతి రుతుపవనాల కదలికలు తగ్గిపోవడంతో వర్షాలు మరింత ఆలస్యం అవుతాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జూన్ నెల గడుస్తున్నా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇంకా గరిష్ఠ ఉష్ణోగ్రతలే నమోదు అవుతున్నాయి. ఎండల తీవ్రత కారణంగా భూగర్భ జలాలు అడుగంటడం, చెరువులు, కుంటలు, బోరు బావుల్లో నీటి నిల్వలుతగ్గిపోయాయి. వరుణుడు కరుణిస్తే వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యేందుకు రైతులు ఎదురుచూస్తున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయండి

- వృద్ధాప్య పెన్షన్ నెలకు 4000 లకు పెంపు హామీ ఏమైంది
- నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మాట సంగతేంటి
- ఇంటి జాగా లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఎప్పుడు ఇస్తారు?
- పేదలకు సొంతింటి కల ఎప్పుడు నెరవేస్తారు?



పాలకవీడు, జూన్ 29(తీన్మార్ న్యూస్): గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మరియు రేవంత్ ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వేళ ఇచ్చిన హామీల అమలుకై కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తారు. ఇప్పటికీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు అవుతున్న ఒకటి రెండు హామీలు తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడం కోసం టైం బాండ్ నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అదేవిధంగా స్థలాలు ఉన్నవారి పేదింటి వారి ఇంటి కల సహకారం చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. వృద్ధులకు పింఛను 4000 వేలు వికలాంగులకు 6000 పెంచి అమలు చేస్తానన్న మీ వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు నెలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారని వాటిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్ సర్కార్ గతంలో కేసీఆర్ చేసిన పొరపాట్లని చేయకుండా పాలనను గాడిలో పెట్టాలని అంతేకాకుండా అవకాశవాదులను అధికారం ఉంది కదా అని టిఆర్ఎస్ పై కోపంతో ఎమ్మెల్యేలను ఇతర నాయకులను నైతిక విలువలు లేని నాయకులను పార్టీలోకి చేర్చుకోవద్దని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను గత ప్రభుత్వం ఇచ్చిన మాట వాస్తవమే నని ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే ఇచ్చిన హామీలకై త్వరితగతిని కృషి చేయాలని ఆయన కోరారు.

# సూరా నాయక్ కి నివాళు లర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 29(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల పరిధిలోని బోడకొండ గ్రామ మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్ తండ్రి జాటోత్ సూరా నాయక్ మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి శనివారం రోజు బోడకొండ గ్రామానికి విచ్చేసి పార్థివదేహం పై పూలమాలవేసి, నివాళులర్పించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందు నాయక్, నాయకులు మల్లేష్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, పాండు నాయక్, బిచ్చు నాయక్, రాజు నాయక్, హిరా లాల్ నాయక్, ప్రదీప్ రెడ్డి, మహేష్ గౌడ్, ధనరాజ్, శివ గౌడ్, బోడకొండ గ్రామస్తులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా


- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి






ఆత్మకూర్, జూన్ 29(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, బాలకృష్ణపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి ఈశ్వర్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పరమర్శించారు వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. మీకు ఎప్పుడు బిజెపి పార్టీ తోడుగా ఉంటుందని కార్యకర్తలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన బోయ కురుమన్న హైబీపీ చేత పదార వ తేదీ రోజు మరణించారు విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్, బోరెల్లి రాము, మాసన్న, అశోక్ నంద అశోక్, భూపాల్, బాలు, రాజు, మహేష్, చిన్న రాయుడు, మహేష్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి బాలుడి మృతి



రామన్నపేట, జూన్ 29(తీన్మార్ న్యూస్): ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి చెందిన సంఘటన మునిపంపుల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామానికి చెందిన వనం గణేష్ తండ్రి నరేష్ వయస్సు 7 సంవత్సరాలు మండల కేంద్రంలోనీ కృష్ణవేణి స్కూల్ లో ఎల్.కే.జీ చదువుతున్నారు. శనివారం సాయంత్రం సుమారు 4:00 గంటల ప్రాంతంలో తన బాబాయ్ వనం సురేష్ తో వెళ్లగా, వారి వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ తో దున్నుతుండగ తన బాబాయ్ ప్రక్కన కూర్చున్న గణేష్ (మృతుడు) ప్రమాదవశాత్తు జారీ ట్రాక్టర్ చక్రాల కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తల్లి శోభ ఇచ్చిన పిర్యాదు మేరకు ఐపిసి 304(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు.

# "మూఢ నమ్మకాలు" మనిషి అభివృద్ధికి ఆటంకాలు



ఒక విషయం సత్యమో, అసత్యమో ఋజువు కాకపోతే దానిపై "నమ్మకం" మాత్రమే ఉంటుంది. అంటే ఆ విషయం నిజమో,అబద్ధమో అయ్యుంటుంది. ఇట్టి విషయం స్నేహితులు చెప్పారన్నో,గురువులు చెప్పారనో,మత గ్రంథాలు చెప్పాయనో,మతగురువులు చెప్పారనో అనుకోవడం నమ్మకమే అవుతుంది. అందువలన మనం స్వయంగా పరిశీలించి, ప్రయోగం జరిపి,సాక్ష్యాధారాలను చూసి సత్యమైతేనే నమ్మాలి.అసత్యమైతే దానిని 'మూఢ నమ్మకం"గా భావించి ఆచరించ కూడదు. ఉదా:: దేవుడు ఉన్నాడు అని అంటారు. సత్యం కావచ్చు. అసత్యం కావచ్చు . అందుకోసం ప్రయోగం ద్వారా,సాక్ష్యాధారాల వల్ల రుజువు అయిన తర్వాతనే సత్యమైతే పూర్తిగా నమ్మకం ఏర్పడుతుంది. అసత్యమైతే నమ్మలేము. ఇప్పటికీ తెలిసిన దాని బట్టి, నిరూపితం కాలేదు కాబట్టి "దేవుడు లేడ'ని నిర్ధారణకు వస్తున్నారు. ప్రయోగం నిర్వహించక ముందు దానిపై "నమ్మకం" మాత్రమే ఉంటుంది. సాక్ష్యాధారాలు, పరిశీలన వల్ల

అది నిరూపితం కాలేదు కాబట్టి ఇప్పటి ప్రస్తుతం మనం అసత్యం అనే అనుకోవాలి.ప్రాచీన మానవులు భూమి బల్లపరుపుగా ఉందని, అనుకున్నారు. అది వారి నమ్మకం. అలాగే ఆకాశం పైకి చూసి తమకు కనబడుతున్న సూర్యచంద్రులను చూసి తమకు తోచిన విధంగా ఊహించారు, తర్వాత సాక్ష్యాధారాల ద్వారా భూమి గుండ్రంగా ఉందని తేలింది.అది సత్యం. కానీ ఇప్పటికీ కొందరు భూమి బల్లపరుపుగా ఉందని నమ్ముతున్నారు.అది "మూఢనమ్మకం.

మూఢాచారాలు లక్షల్లో ఉన్నాయి.ప్రతి నిమిషము మన జీవితంలో అవి మనల్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి. గుడ్డిగా నమ్మడము నమ్మిన దాన్ని ప్రశ్నించకుండా, విశ్లేషించకుండా అనేకమంది ప్రజలు ఈ దేశంలో గుడ్డిగా ఆచరిస్తున్నారు. మన సమాజం ఈ మూఢాచారాల విషవలయములో చిక్కి తమ యొక్క సంపదను, తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. పేదవారిగా మారుతున్నారు జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారు. తిండికి లేకున్నా, ఒంటికి బట్టలు లేకున్నా, పిల్లలను ప్రయోజకులను చేయకున్నా, దేవుళ్ళ కోసం పరుగులెత్తడం మనం చూస్తూనే ఉన్నాం. ఒక దేవుని దగ్గరికి వెళ్లి కొన్ని రోజులకు ప్రయోజనం లేకుంటే మరో దేవుడి దగ్గరికి వెళుతుంటారు. ఇది వారి మూఢత్వానికి పరాకాష్ట. దేవుడే అతిపెద్ద మూఢనమ్మకం. ప్రజలు దానినే ఆచరిస్తున్నారు. ఇదే మనిషి అభివృద్ధికి ఆటంకంగా మారింది. మూఢనమ్మకాలు మనుషుల మెదళ్ళలో చెదపుట్టలా పేరుకుపోయిన మీదట మనిషిలో పరిశీలన, జ్ఞానస్పందనను నిర్వీర్యం చేస్తున్నాయి. మూఢనమ్మకాలు మనుషుల యొక్క పరిశీలన శక్తిని తగ్గిస్తాయి జ్ఞానం యొక్క ఉపయోగం ఉండదు. మనిషి తన మెదడును ఒక విషయానికి పరిమితం చేసి దానికి బానిసవుతాడు. మనుషుల్లో విచక్షణ, వివేకం నశిస్తాయి. తన మెదడులో స్థిరీకరించిన అభిప్రాయాన్ని మరల మరల ఆచరించుటకు సిద్ధమవుతాడు. ఇతరులకు కూడా అదే విధంగా బోధిస్తాడు.తాను నమ్మిన సిద్ధాంతానికి తాను కట్టుబడుతూ, ఇతరులను కూడా కట్టుబడి ఉండమంటాడు.

మనిషి యొక్క తత్వాన్ని మరచి అబద్దాలతో అవాస్తవాలతో మనిషి తన జీవితాన్ని గడుపుకుంటాడు. మూఢనమ్మకాలకు శాస్త్రీయ ఆధారం ఉండదు. ఎవరో చెప్పినది విని మన జీవితంలో ఆచరించుటకు మనిషి పూనుకుంటాడు.

ఉదాహరణకు గ్రహణాలు కలిగినప్పుడు, సూర్యచంద్రులను రాహుకేతువులు మింగుతారని ఒక మూఢనమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. ఇది ప్రజల్లో విరివిగా ప్రచారం జరిగింది అబద్ధాలు తొందరగా ప్రజల్లో ప్రచారం జరుగుతాయి ప్రజలందరూ కూడా నిజమే అనుకుని దానికి ఆలోచించకుండా ఆవేళ దానికి సంబంధించిన ఆచారాన్ని వ్యవహారాన్ని పాటిస్తూ మూడులై మూరు?ల్లాగా ఆచరిస్తుంటారు.

నిజాలు చెప్పబోతే వాటిని వినరు.

నిజాలు, వాస్తవాలు చెప్పిన వారిని పిచ్చివాడిలాగా చూస్తారు ఎందుకంటే మూఢనమ్మకాలను నమ్మే వారే అత్యధికంగా ఉండడం వల్ల నిజాలు మాట్లాడే వారిని చూసి హేళన చేస్తారు .

మత గ్రంథాలు మనుషులను పిచ్చివాళ్లుగా చేశాయి అబద్దాలతో అవాస్తవాలతో, కట్టు కథలు, పిట్టకథలతో, కల్పిత కథలతో ఉన్నటువంటి మత గ్రంథాలు ప్రజల్ని ఆలోచించనివ్వకుండా, అందులోని పాత్రలు భగవత్ స్వరూపులని, భగవంతుని అంశమున పుట్టిన వారని, భగవంతుడు ఉన్నాడని, ఆయన మనల్ని కాపాడుతాడని, పూజలు వగైరా చేస్తే, మనల కనికరిస్తాడని మనం కోరిన కోరికలు నెరవేరుస్తాడని ప్రజల్లో బలమైన విశ్వాసాలు ఉన్నాయి. కానీ ఇంతవరకు ఏ మనిషికి భగవంతుడు కనపడింది లేదు. కోరికలు తీర్చింది లేదు.అయినను నూటికి 90% మంది ఏ విధంగా కూడా కనబడని, దేవుడు ఉన్నాడని నమ్ముతూ, తమ యొక్క పరిశీలన శక్తిని, వివేకాన్ని, విచక్షణను కోల్పోతున్నారు.

పుట్టి పుట్టగానే వానర జాతికి చెందిన ఒక పిల్ల వానరం సూర్యుని మింగిందంటే ప్రజలు నమ్మి తలూపుతున్నారు. ఇది ఎంతటి మూర?త్వమో ఈ క్రింది విషయ వివరణను చూడండి.

ఒక సూర్య నక్షత్రము 1300 లక్షల భూగోలాల విస్తీర్ణంతో సమానం అవుతుంది. సూర్యునితో పోల్చితే క్రికెట్ బాల్ అంత ఉన్న మన ఒక్క భూగోళం లోనే సముద్రాలు, అడవులు, సుమారు 200 దేశాలు ఉన్నాయి, ఇంత పెద్ద భూవిస్తీర్ణంలో పిల్ల వానరం ఎంత? ఇసుక రేణువు అంత మాత్రమే, అడవిలో ఒక చెట్టునో, కొమ్మనో కూడా మింగడం కోతి పిల్లకు సాధ్యంకాదు, సూర్యునితో పోల్చితే కంటిలో పడిన నలుసు అంతకూడా కాదు.

మరి ఒక మత దేవుడు చంద్రుని ముక్కలు ముక్కలుగా చేశాడంటే ప్రజలు ఆలోచన లేకుండా నిజమే అనుకుంటున్నారు.

1968 లో నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ వ్యోమో గాముల బృందం, చంద్రగ్రహం పైనుండి మన భూమిని ఫోటో తీశారు, ఆ ఫోటోలో భూమి కూడా విశ్వంలో Foot ball size లో కనపడింది, చంద్రగ్రహం ఆసియా ఖండమంత పెద్దది, అది కొబ్బరికాయ కాదు 2 ముక్కలు చేయడానికి, మహమ్మద్ ప్రవక్త చంద్రునిలో చిన్న రాయంతకూడకాదు.

మరియొక మత దేవుడు నీటిపై నడిచాడంటే కూడా నిజమేనని నమ్ముతున్నారు.

**నీటిపైన నడవడం.**

నీటిలో ఇసుక రేణువు అయినా మునిగిపోతుంది,చేపల లాంటి జల చేరాలు మొప్పల సహాయంతో నీటిపైన ఈదగలవు, సాంకేతిక పరిజ్ఞానంతో మనిషి వేల టన్నుల షిప్పులను కరెంట్ మోటార్ల సాయంతో సముద్ర గర్భంనుండి ప్రయాణింప జేస్తున్నారు, యోగచేసే వాళ్ళు జలస్థంభన విద్యతో కొంతసేపు మాత్రమే నీళ్లలో ఉండగలరు, 80 కిలోల వ్యక్తి ఏ సాయం లేకుండా నీటిపైన నడవగలడా?

**ఒక మత దేవుడు సముద్రం మధ్యలోనుండి దారిచేశాడు.**

కొత్తగా బిల్డింగ్ కు స్లాబ్ వేసిన తరువాత మరుసటిరోజు సిమెంట్ గట్టి పడడానికి నీళ్ళు డౌన్ వైపు వెళ్లకుండా చిన్న, చిన్న కట్టలు కడతారు, వాహనాలు ప్రయాణించడానికి నదుల పై ఎత్తైన బ్రిడ్జీలు కడతారు, సముద్రాలు దాటడానికి గగనం లో విమానాలలో ప్రయాణం చేస్తాం, అనంతమైన జలనిదిని విడగొట్టడం ఎలా సాధ్యం?

ఆ పూర్వపురోజుల్లో పరిమిత జ్ఞానం (టెలిస్కోప్ లు లేనిరోజులు) తో అలా ఊహించు కున్నారు, ఈ రోజు 6 class పిల్లలకు కూడా అన్నిఅర్థం అవుతున్నాయి, ఇంత ఆధునిక కాలంలో జీవిస్తూ కూడా పూర్వీకులు ఊహించినవే నిజమని నమ్మడం భ్రమే అవుతుంది, మూడంగా నమ్మడమే మూడ నమ్మకం. మూఢనమ్మకాలు ఆచరించడం వల్ల మనిషి అభివృద్ధి చెందడం లేదు. ఎప్పుడైతే తన స్వీయ ఆలోచన తో నిజమా ?కాదా? అని తన వివేకం, విచక్షణతో ఆలోచించి ఆచరిస్తేనే మనిషి అభివృద్ధిలోకి రాగలడు. లేకుంటే జీవితాంతం అబద్దాల లో బతికి, ఎదుగు బొదుగు లేకుండా ఉండగలడు. ఇది మన సమాజానికి ఏ మాత్రం మంచి కాదు.



**అడియాల శంకర్, అధ్యక్షులు, తెలంగాణ హేతు వాద సంఘం.**

## పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం




### జ్ఞాపికలు అందజేసిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

నల్గొండ, జూన్ 29 (తీన్మార్ న్యూస్): జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందుతున్న యస్.ఐలు, బి.యాదగిరి, యస్.నందులాల్, ఏ.యస్.ఐలు యం.ఏ.ఖదీర్, యన్.వెంకటేశ్వర్లు, ఏ.ఆర్.యన్.ఐ యన్.నరసింహ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రావు, ఎల్.జి.యస్ పుల్లమ్మలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవమైన పోలీస్ శాఖలో చేరి సుదీర్ఘ కాలం సేవలందిస్తూ పదవి విరమణ పొందడం చాలా అదృష్టం అని అన్నారు. మీ యొక్క సేవలు అనుభవాలు పోలీస్ శాఖ కు చాలా విలువైనవి అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని రిటైర్మెంట్ అనంతరం మీరు అందరూ పోలీసు కుటుంబ సభ్యులు అని,ఎలాంటి సమస్యలు ఆపదలు ఉన్న ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్, ఏ.ఓ శ్రీనివాస్, సుపర్డెంట్ షబ్బీర్, ఆర్.ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

### సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



ములుగు, జూన్ 29 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులలో వేగం పెంచాలి

### మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన
### నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలి
### రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ



ములుగు, జూన్ 29 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని అవసరమైతే అదనపు వర్కర్స్ తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా మెడికల్ కళాశాల లో ఎన్ని కోర్స్ లు అందుబాటులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది, వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి అనే తదితర అంశాలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యల పైన సీఎం స్పందించాలి

### ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



హన్మకొండ, జూన్ 29 (తీన్మార్ న్యూస్): హన్మకొండ హరిత కాకతీయ హెూటల్ లో ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కారించాలని అన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణా రాష్ట్రము కోసం చదువును సైతం పక్కన పెట్టి పోరాడిన డిఎస్సి అభ్యర్థులకు కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగాలు వేయకుండా మోసం చేస్తే విద్యార్థి నిరుద్యోగ యువత కెసిఆర్ ప్రభుత్వంనీ ఓడించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందనీ ఎదురు చూస్తుంటే డిఎస్సి పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు టీచర్ ఉద్యోగాలు పెంచకుండా అన్యాయం చేస్తూ పరీక్ష కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్ష తేదీలను ప్రకటించడం చాలా బాధకరమని అన్నారు. డిఎస్సి పరీక్షలను వాయిదా వేసి ఎక్కువ పోస్టులు పెంచాలని అన్నారు. అదేవిధంగా సంక్షేమశాఖ హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం మరియు వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి నీ కోరడం జరిగింది. స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉండి వారికీ న్యాయం చేయకుంటే ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వి కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు అర్షం చరణ్ నాయకులు రాజు సందీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, జూన్ 29 (తీన్మార్ న్యూస్): గ్రామాలలో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలిని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ తో కలిసి తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, మండలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు, ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో, ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి, చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియజేయాలన్నారు. గ్రామ స్థాయిలో రైతులు ఎక్కువగా ఎలాంటి పంటలను పండిస్తున్నారు దిగుబడి ఎంత వస్తుంది నూతన వంగడాలను సాగు చేస్తే రైతుకు మేలు జరుగుతుందా అనే అంశాలను కూడా నమోదు చేసుకోవాలని రైతుల పంట



పొలాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పంటలు వేస్తే రైతులకు అధిక దిగుబడి వస్తుందో అనే విషయాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, మండలాల మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హాస్పటల్ ను ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటి: డివైఎఫ్ఐ

### ప్రైవేట్ హాస్పటల్స్ ను ప్రోత్సహిస్తున్నారా..?

హన్మకొండ, జూన్ 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ హాస్పటల్ ను అభివృద్ధి చేయాల్సింది పోయి కార్పొరేట్ హాస్పిటల్ ను ముఖ్యమంత్రి ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి, తిరుపతి ప్రశ్నించారు. హన్మకొండ కుమార్ పల్లిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రభుత్వ హాస్పటల్ పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాల్సింది పోయి ప్రైవేటు కార్పొరేట్ హాస్పటల్లో వైద్య వ్యాపారాన్ని పెంచి పోషించే విధంగా ముఖ్యమంత్రి స్థాయిలో హాస్పటల్లో ప్రారంభించడం అంటే ప్రభుత్వ వైద్యశాలలను విస్మరించినట్టు అవుతుందని, ప్రైవేటు హాస్పటల్లో దోపిడీ ఇంకా పెరిగిపోతుందని, ఇప్పటికే వైద్యం పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రైవేటు వైద్యశాలల పట్ల ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం, మళ్లీ వారిని ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి హాస్పిటల్ ను ప్రారంభించడం అంటే కార్పొరేట్ హాస్పిటల్ యజమాన్యాలు దోపిడీలో రెచ్చిపోతారని, ప్రజా పాలన అంటూ చెప్పుకునే ప్రభుత్వం ప్రజల సౌకర్యాల గురించి ఆలోచించాల్సింది పోయి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే కార్పొరేట్ హాస్పిటల్ లను ప్రారంభించాల్సిన



అవసరం ఉందని, ముఖ్యమంత్రి ప్రారంభించే మెడికవర్ హాస్పిటల్ ఏమైనా పేదలకు ఉచితం వైద్యం అందిస్తుందని, దానికోసం అంత సమయం వెచ్చించాల్సిన అవసరం ఏముందని, అదే సమయం ప్రజల కోసం కేటాయిస్తే ప్రజా సమస్యలైనా తెలిసేది అని అన్నారు. ప్రభుత్వ హాస్పటల్ ను ప్రోత్సహించి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య వ్యాపారం పట్ల దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, నాయకులు అనిల్, రవితేజ, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

# ఎన్డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

తాడ్వాయి, జూన్ 29 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో శనివారం జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం(ఎన్ డి ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదలు, భూకంపం, రోడ్డు ప్రమాదాలు, ఆకస్మిక గుండెపోటు తదితర ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు, వాలంటీర్లకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ భూపాల్ కుమార్, స్థానిక తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో సుమన వాణి, ప్రత్యేక అధికారి అప్పయ్య, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఆదర్శప్రాయమైన ధైర్య సాహసాలు, నిబద్ధతతో కూడిన వృత్తి నైపుణ్యాలతో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆపదలో ఉన్న



వారిని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చింత సరోజిని, ఎంపీ ఓ శ్రీధర్ రావు, ఆర్ ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, ఎన్ డి ఆర్ ఎఫ్ టీం సభ్యులు హెచ్ రవి కుమార్, గ్రామ పెద్దలు వాలంటీర్లు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కుసుమ జగదీష్ ప్రథమ వర్ధంతికి హాజరైన దాస్యం

ములుగు, జూన్ 29 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ములుగు జిల్లా జడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని, కుసుమ జగదీష్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ ఈ స్థాయికి ఎదగాడన్నారు. ఉద్యమకారుడుగా మాతోపాటు అనేక కార్యక్రమాలలో పాల్గొన్నా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తాను లేని లేటు బాధాకరమని, ఎంతో భవిష్యత్తు ఉ ండేదని జగదీష్ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారాలు



అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు కొండపాక రఘు, శ్రీనివాస్, రమణ, కుసుమ సూర్య కిరణ్, కేయూ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బైరోని వినయ్, కొనకటి ప్రశాంత్, కొమరం సిద్దుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఏకరూప దుస్తులు జులై 5 వరకు సిద్ధం చేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, జూన్ 29 (తీన్మార్ న్యూస్): అంగన్వాడి ఏకరూప దుస్తులను జూలై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాల్సాబ్ పల్లి గ్రామంలో మహిళ సంఘ సభ్యులు సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ఆసక్తి కలిగిన మహిళ స్వయం సంఘాల సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలని , ఒక క్రమ పద్ధతిలో కుట్టే ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించిన గడువులోపు అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, ఏపీఎం,



తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే తో కలసి శాలువాతో సన్మానం
- చేసిన నూతి సైదులు ముదిరాజ్

నకిరేకల్ ప్రతినిధి, జూన్ 29(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాసన మండలి తొలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యా సాగర్ జన్మదిన వేడుకలు నకిరేకల్ సెంటర్లో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ నూతి సైదులు ముదిరాజ్ హాజరై,శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు మాజీ డైరెక్టర్



కోళ్ళోజు శ్రీనివాస్,లోడంగిరాములు,కడెం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం

### - చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేయాలని పోలీసులకి పిర్యాదు



ఆత్మకూర్, జూన్ 29(తీన్మార్ న్యూస్): సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలని పోలీసులకి పిర్యాదు చేసిన ఘటన వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఆత్మకూర్ పట్టణానికి చెందిన ఎంఏ సమద్ ఆత్మకూరు తాజా వార్త గ్రూపులో మత విద్వేషాలు మతకలోహాలు




రెచ్చగొట్టే విధంగా చైనా ప్రభుత్వం ఇస్లాంను మానసిక జోష్య ఐదువేల మసీదులను ధ్వంసం చేసిందని కొన్ని మసీదులు పబ్లిక్ టాయిలెట్స్ గా మార్చిందని ముస్లింలకు వ్యతిరేకంగా పోస్టును వాట్సాప్ గ్రూపులో పెట్టారని ఆత్మకూరు పట్టణానికి చెందిన అబ్దుల్లా మతాన్ని కీచపరిచే విధంగా పోస్ట్ పెట్టిన వారిపై తగు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారిపై విచారణ జరిపి చట్టరీత్యామైన తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేందర్ తెలిపారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట: అధికారులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం. పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం. సిద్దిపేట్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. మందాడి వెంకట సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ కంట్రోల్ రూమ్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ నుండి ఇన్స్పెక్టర్ వరకు అంచలంచలుగా పదోన్నతి పొంది డిపార్ట్మెంట్లో 41 సంవత్సరాల సర్వేస్ పూర్తి చేసినారు. గడప సూర్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, సబ్ ఇన్స్పెక్టర్ గా అంచలంచలుగా పదోన్నతి పొందారు. డిపార్ట్మెంట్లో 40 సంవత్సరాల సర్వేస్ పూర్తి చేసినారు. గంట భూమయ్య, హెడ్ కానిస్టేబుల్, హుస్నాబాద్ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదవున్నది పొంది డిపార్ట్మెంట్లో 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు ఉద్యోగనిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ లో విరమణ పొందిన ఏఆర్ఎస్ఐలకు ఘన సన్మానం

### ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి

మామునూర్, జూన్ 29 (తీన్మార్ న్యూస్): నాలుగవ బెటాలియన్ లో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఎన్. సత్యనారాయణ ఏఆర్ఎస్ఐ -309, డి. మల్లారెడ్డి ఏఆర్ఎస్ఐ-810 లను కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ మాట్లాడుతూ సత్యనారాయణ, మల్లారెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎంతో సేవ చేశారని వారు చాలా క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించారని వారి విధి నిర్వహణలో అనేక పథకాలు రివార్డులు పొందారని అన్నారు. ఉద్యోగంలో ర్యాంకులు శాశ్వతం కాదు వారి యొక్క నీతి, నిబద్ధత, క్రమశిక్షణతో చేసిన సేవలు శాశ్వతం అని వారు డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను కొనియాడారు. పదవి



విరమణ అనంతరం వారు కుటుంబంతో ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, ఆర్ఐలు శోభన్, పురుషోత్తం రెడ్డి, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ,అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ లో పాల్గొంటే... డబ్బులే..డబ్బులు

ముంబై, జూన్ 29, 2024 ప్రపంచకప్ మెగా టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారిపై... రన్నరప్గా నిలిచిన వారిపైనా కోట్ల వర్షం కురవనుంది. టీ 20 ప్రపంచ కప్ 2024 ప్రారంభానికి ముందే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టైటిల్ విన్నర్స్కు ఎంత ప్రైజమనీ దక్కుతుందో వెల్లడించింది. కేవలం విశ్వ విజేతలకేకాక... రన్నరప్గా నిలిచిన వారికి.. సూపర్ ఎయిట్కు అర్హత సాధించిన వారికి... కూడా ప్రైజ్ మనీని ప్రకటించింది. ఈ మెగా టోర్నమెంట్ కోసం మొత్తం 11.25 మిలియన్ల అమెరికా డాలర్ల ప్రైజ్ మనీని ఐసీసీ ప్రకటించింది. అంటే మన కరెన్సీలో అక్షరాల రూ. 93.5 కోట్ల రూపాయలు. 2022లో జరిగిన ప్రపంచ కప్తో పోలిస్తే ఈసారి ప్రైజ్ మనీని ఐసీసీ రెట్టింపు చేసింది. రెండేళ్ల క్రితం జరిగిన టీ 20 ప్రపంచకప్లో ప్రైజ్ మనీగా రూ. 46.6 కోట్లు ఇచ్చిన ఐసీసీ ఈసారి మాత్రం 93 కోట్ల రూపాయాలు కేటాయించింది. 2022 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లాండ్కు అప్పుడు 46 కోట్లలో 13.3 కోట్లు అందించారు. 2024 టీ 20 ప్రపంచకప్లో గెలిచిన జట్టుకు ఈసారి దాదాపు 20 కోట్ల రూపాయలు అందనున్నాయి. ఈ మెగా టోర్నీ తుది సమరంలో టీమిండియా-దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఈ తుదిపోరులో విజేతగా నిలిచే జట్టుకు భారత కరెన్సీలో దాదాపు రూ. 20.4 కోట్ల ప్రైజ్ మనీ దక్కనుంది. రన్నరప్గా నిలిచిన జట్టుకు ఇందులో సగం ప్రైజ్ మనీని అందిస్తారు. రన్నరప్ జట్టుకు రూ. 10.6 కోట్ల ప్రైజ్ మనీ ఇస్తారు. ఈ ప్రపంచకప్లో చివరి స్థానంలో నిలిచిన జట్లకు కూడా ప్రైజ్ మనీ ఇస్తారు. సెమీ ఫైనల్లో ఓడిన రెండు జట్లు కూడా రూ. 6.5 కోట్లు అందుకోబోతున్నాయి. సూపర్-8 దశను దాటన జట్లకు కూడా ఐసీసీ ప్రైజ్ మనీ అందివ్వనుంది. సూపర్-8కు చేరుకుని సెమీస్కు రాని ఒక్కో జట్టుకు రూ. 3.19 కోట్ల ప్రైజ్ మనీని ఇస్తారు. గ్రూప్ దశలో నిష్క్రమించిన 12 జట్లకు కూడా ఈ టోర్నమెంట్తో ప్రయోజనం చేకూరనుంది. గ్రూప్ దశలో మూడో స్థానంలో నిలిచిన ఒక్కో జట్టుకు రూ. 2.5 కోట్లు ఇస్తారు. పాయింట్ల ఆధారంగా 13 నుంచి 20వ స్థానంలో నిలిచిన జట్లకు ఒక్కో టీమ్కు రూ. 1.87 కోట్లు ఇవ్వనున్నారు. ఈ వరల్డ్ కప్లో ఒక మ్యాచ్ గెలిచిన జట్లకు ప్రత్యేకంగా రూ. 26 లక్షలు ఇస్తామని ఐసీసీ ఇప్పటికే ప్రకటించింది. ఒక జట్టు టోర్నమెంట్లో ఒక విజయాన్ని మాత్రమే నమోదు చేసినా ప్రైజ్ మనీ కాకుండా విడిగా రూ. 26 లక్షల ప్రైజ్ మనీ ఇస్తారు. 2 మ్యాచ్లు గెలిచిన జట్టుకు ప్రత్యేకంగా రూ. 52 లక్షలు ఇస్తామని ఐసీసీ వెల్లడించింది.

# జూలై 1 నుంచి 9న వరకు నిరసనలు

హైదరాబాద్, జూన్ 29: తెలంగాణలో సింగరేణి చిచ్చు .. పొలిటికల్‌గా అంతకంతకూ అగ్గిరాజేస్తోంది. సింగరేణిలో బొగ్గుగనుల వేలాన్ని వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్.. యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది. ఈ క్రమంలోనే.. సింగరేణి పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, బొగ్గు గని కార్మిక సంఘం నేతలతో సమావేశమైన కేటీఆర్.. మరోసారి ఉద్యమించి సింగరేణిని కాపాడుకుంటామని చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరించేందుకే కేంద్రం తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కు అయి వాళ్లకు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. లాభసాటిగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని? దీనిని అడ్డుకోవాలంటూ పిలుపునిచ్చారు.. కేటీఆర్‌తో భేటీ అనంతరం.. ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది బొగ్గుగని కార్మిక సంఘం. జూలై 1 నుంచి 9న వరకు నిరసనలు.. భారీధర్నా చేపట్టాలని నిర్ణయించింది. రెండవ దశలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టాలని నిర్ణయించింది. పార్లమెంట్ సమావేశాల వేళ డిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా కూడా చేయాలని ప్లాన్ చేస్తోంది.

బొగ్గుగని కార్మిక సంఘం యాక్షన్ ప్లాన్ ఇదే..

జూలై 1న నల్ల బ్యాడ్జీలతో నిరసన

జూలై 3న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం

జూలై 6న జి.ఎం.ఆఫీసుల ముందు ధర్నా

జూలై 9న గోదావరిఖనిలో భారీధర్నా

రెండవ దశలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు

ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టాలని నిర్ణయం

పార్లమెంట్ సమావేశాల వేళ ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గర ఆందోళన

సింగరేణి గురించి బీఆర్ఎస్ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమే అంటోంది బీజేపీ. సింగరేణి లో ఓపెన్ కాస్ట్ లను ప్రైవేట్ వాళ్ళకి కట్టబెట్టిందే కేసీఆర్ అని ఆరోపించారు కమలం నేతలు.మరోవైపు, బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పదేళ్లలో.. సింగరేణిని ధ్వంసం చేశాయని ఆరోపిస్తున్నారు హస్తం నేతలు. మరి, సింగరేణిపై ఈ చిచ్చు మున్ముందు ఎటు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

# సింగరేణి ప్రాంతంలో బొగ్గు అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం నిరసన

భూపాలపల్లి: సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్ లను వేలం వేయరాదు బొగ్గు బ్లాక్ లను సింగరేణికే అప్పగించా లి సిపిఎం డిమాండ్ అజూఎ ఆధ్వర్యంలో ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ దగ్గర బొగ్గు బావుల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, సింగరేణికే బొగ్గు బావులను కేటాయించాలని, సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్ లను వేలం వేయరాదని, బొగ్గు బావులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని ఆపాలని, సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బొమ్మ దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులువెలిశెట్టి రాజయ్య,గుర్రం దేవేందర్, ఆతుకూరి శ్రీకాంతు, మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ సర్కారు దేశవ్యాప్తంగా బొగ్గు రంగంలో ఉన్న 67 బొగ్గు బ్లాకులను వేలంపాట ద్వారా కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసమే వేలం పాటలు వేస్తుంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని మందమర్రి ఏరియాలో ఉన్న శ్రావణ్ పెల్లి కార్పొరేట్ శక్తులకు ఇవ్వడానికి వేలం వేసింది. అతి వేలంపాటను వెంటనే నిలుపుదల చేయాలని, సింగరేణికి బొగ్గు బ్లాక్ లను అప్పగించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రము నుండి బొగ్గు శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి సింగరేణి రక్షణ కోసం అనేక దాపాలుగా సింగరేణి ప్రాంతంలో పాదయాత్రలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కిషన్ రెడ్డి బొగ్గు శాఖ మంత్రి కాగానే బొగ్గు రంగంలో ఉండే బ్లాకులను ప్రైవేటు చేయడానికి కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి, వేలం పాటలు పెట్టడం అనేది అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య. కిషన్ రెడ్డి గారి పర్యటనలో బొగ్గని కార్మికులకు అనేక రకాల వాగ్దానాలు చేసిండు. ఏ ఒక్కటి కూడా ఇప్పటిదాకా అమలు చేసినటువంటి చరిత్ర లేదు. మారు పేర్లు మారుస్తామని, సొంతింటి కల నెరవేరుస్తామని, ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని అనేక రకాల వాగ్దానాలు కిషన్ రెడ్డి గారు చేశారు. నెరవేర్చకపోగా బొగ్గు శాఖ మంత్రిగాగానే 67 బొగ్గు బ్లాక్లను ప్రైవేటు వాళ్లకు అప్పగించిన ప్రయత్నం చేయటం అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణ నిలిపివేసి, బొగ్గు బ్లాక్లను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి మీద ఆధారపడి అనేక కుటుంబాలు బతుకుతున్నాయని. బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వటం వలన కార్మికుల సంఖ్య కుదించబడుతుందని, కార్మికుల మీద ఆధార పడ్డటువంటి ప్రజల జీవనాధారం దెబ్బతింటుందని, సింగరేణి మనగడకే ప్రమాదమని అన్నారు. శిరుల వేణి సింగరేణి రక్షించుకుందాం. సింగరేణి రక్షణ కోసం సమరశీల పోరాటాలు చేద్దాం. కేంద్ర ప్రభుత్వ మెడలు ఉంచుదాం. బొగ్గు ప్లాకుల ప్రైవేటీకరణను ఆపేద్దాం. అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేద్దాం. బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలను కలిపి మోడీ సర్కారు ప్రభుత్వ మీద సమరశీల పోరాటాలు నిర్వహిద్దామనిఅన్నారు. ప్రజలు ప్రజాసామిక వాదులు, విద్యార్థులు యువజనలు మేధావులు మహిళలు సకల జనులు మోడీ ప్రభుత్వ విధానాల్ని బొగ్గు రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా ఆఫీసు కారల్ మార్క్స్ కాలనీ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు 300 మందితో భారీ ర్యాలీ సిపిఎం జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం అంబేద్కర్ బొమ్మ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుమ్మరి రాజు,ఆకుదారి రమేష్, నూనెటి నరేష్, ఆతుకూరి శ్రీధర్,సిహెచ్ రవికుమార్, ప్రభాకర్,బాపు, సాంబయ్య, ప్రభాకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి, ఎన్ పి ఆర్ డి నాయకులు గడప శేఖర్, మహేందర్తదితరులు పాల్గొన్నారు.

# శనివారం మొదలయిన పవిత్ర అమర్ నాథ్ యాత్ర

జమ్ము జూన్ 29: భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్ నాథ్ యాత్ర శనివారం మొదలయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున్న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 48 కిమీ. నున్వాన్-పహల్గామ్ మార్గం, 14 కిమీ. బల్తాల్ మార్గం గుండా యాత్రికుల మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాలల్లోని యాత్రికుల బ్యాచ్ లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు.జమ్మూలోని భగవతి నగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 భక్తుల మొదటి బ్యాచ్కు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులు ఉన్న రెండో బ్యాచ్ ను కూడా భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి పంపారు.భక్తుల రక్షణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు. ఇదిలావుండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పవిత్ర యాత్రకు ఉపక్రమించిన యాత్రికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుడి ఆశీస్సులతో భక్తులందరూ వర్ధిల్లాలని కోరారు.

# కస్తూర్బా విద్యార్థినిలకు అస్వస్థత

పరిగి: వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతి అమ్మయికి వాళ్ల ఆరోగ్యం రిత్య ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ ఇవ్వలని పూనుకుంది. అందులో భాగంగా జిల్లా వ్యప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్లో ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ ఇచ్చారు. మధ్యాహ్నం ఇచ్చిన ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ వేసుకున్న విద్యార్థులలో 30 మంది విద్యార్థినిలకు అస్వస్థతకు గురైయ్యారు. వాందరిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనం సహాయంతో తరలించారు.ట్రీట్మెంట్ అనంతరం కొంత మంది చికిత్స తర్వాత విద్యార్థినిలు కోలుకుంటున్నారు.ముగ్గురు విద్యర్థినీలకు ఆక్సిజన్ తో చికిత్స అందిస్తున్న వైద్యులు.ఇది మెడిసిన్ వేసుకోవడంవల్లా లేదా ఫుడ్ ఫైజన్ వల్లా అనే పనిలో పడ్డారు వైద్యులు. మెడిసిన్ మధ్యాహ్నం వేసుకుంటే రాత్రి సమయంలో ఎందుకు అస్వస్థతకు గురవుతారు ఫుడ్ సరిగ్గా లేకే ఈవిధంగా జరిగిందంటున్నారు పిల్లలా తల్లిదండ్రులు. పిల్లలందరు ఆసుపత్రి పాలైఇంత ఇబ్బందులు ఎదుర్కొంటుంన్నా కనీస సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# జులై 1 నుంచే కొత్త నేర న్యాయ చట్టాలు

న్యూఢిల్లీ జూన్ 29: సీఆర్పీసీ, ఐఈఏ చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలు జులై1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ సాక్ష్య బిల్లు-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత- 2023లు 1860 నాటి భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ (అతీఖఅ) కోడ్ -1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్-1872 స్థానాలను భర్తీ చేయను న్నాయి.వీటికి 2023లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. డిసెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తర్వాత చట్టాలుగా మారాయి. జాతీయ భద్రతకు ప్రమాదకరమైన టెర్రరిజం, కొట్టిచంపడం వంటి నేరాలకు కఠిన శిక్షలను ఈ చట్టాలు నిర్దేశిస్తున్నాయి. ఏడేళ్లు, అంతకు పైబడి శిక్ష పడిన నేరాల్లో ఫోరెన్సిక్ తప్పనిసరని ఈ చట్టాలు చెబుతున్నారు.భారతీయ న్యాయ సంహితలో 20 కొత్త నేరాలు చేర్చగా, ఎఖఅలో ఉన్న 19 నిబంధనలను తొలగించారు. 33 నేరాల్లో జైలు శిక్షను పెంచారు. 83 నిబంధనలలో జరిమానాపెంచగా.. 23 నేరాలలో తప్పనిసరి కనీస శిక్షను ప్రవేశపెట్టారు. ఆరు నేరాల్లో సమాజసేవను శిక్షగా మార్చారు. కొత్త చట్టాలు భారతీయత, భారత రాజ్యాంగం, ప్రజల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గతంలో చెప్పారు. మూడు చట్టాల పరిధిలోని అన్ని వ్యవస్థలు అమల్లోకి వస్తే ఐదేళ్లలో భారత నేర న్యాయ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత అధునాతనంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.జీరో ఎఫ్ఆర్,ఆన్లైన్లో పోలీస్ ఫిర్యాదు, ఎలక్ట్రానిక్ రూపం లోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగిన ప్రదేశాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలుగా ఇందులో ఉండనున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్కు వెళ్లనవసరం లేకుండానే ఆన్లైన్లో ఫిర్యాదు చేసే వీలు కలుగనుంది. తద్వారా తేలికగా,వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు। పోలీస్ స్పందనను సులభతరం చేస్తుంది. ఏదైనా సంఘటన సమాచారాన్ని ఏ పోలీస్ స్టేషన్ కైనా ఆన్లైన్ తెలియ జేయవచ్చు. జీరో ఎఫ్ఎఆర్ ప్రకారం? ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్లోనైనా ఫిర్యాదు చేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎన్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, సాక్షాలు తారుమారు కాకుండా ఉండేందుకు నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలు సేకరించేక్ర మాన్ని వీడియో చిత్రీకరించాలి. పిల్లలు, మహిళల పై నేరాల్లో బాధితులకు ప్రాథమిక చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది.అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని




ఆడియో, వీడియో ద్వారా పోలీస్ లు నమోదు చేయాలి. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్థులతో పాటు 15ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు పోలీస్ స్టేషను వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది.వారు నివాసం ఉన్న చోటే పోలీస్ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవ చేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. బ్రిటిష్ వలస పాలన నాటి ఐపిసి, ఛార్జిషీట్, స్టేట్మెంట్లు ఇతర డాక్యుమెంట్లు,14 రోజుల్లోగా పొందవచ్చు.అరెస్ట్ సందర్భాల్లో, బాధితు డు తమ సన్నిపి తులు, బంధువులకు, ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సహాయం పొందేందుకు వీలు కలుగుతుంది. తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా సంఘటన స్థలాన్ని పరిశీలించాలి.

# గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దు




జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: గతంలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారికి తల్లిదండ్రుల సంక్షేమంలో కౌన్సెలింగ్. యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు అని ఒక మంచి ఉద్దేశంతో సిరిసిల్ల పట్టణం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్స్ పరిధిలో గతంలో పలు సందర్భంల్లో గంజాయి సేవిస్తూ పట్టుబడి వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా చాలావరకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, మతుపదార్థాలకు అలవాటు పడి ఏదైనా నేరం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం రాదని, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లలేరని అన్నారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కౌన్సిలింగ్ మంచి మార్గమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రవర్తనలో మార్పు తెచ్చుకొవలన్నారు.చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని లేని పక్షంలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుదన్నారు. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి జిల్లాలో ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో సైకలజిస్ట్, సైకియాట్రిస్ట్ డాక్టర్స్ తో కౌన్సెలింగ్ తో పాటుగా వైద్య సదుపాయాలు అందజేయం జరుగుతున్నారు. మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు. గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయిజి సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐ లు రఘుపతి, సదన్ కుమార్, ఎస్.ఐ మల్లేశం సిబ్బంది ఉన్నారు.

# నెక్స్ట్ టార్గెట్ గంగుల కమలాకర్

కరీంనగర్: ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ విలవిలలాడుతున్నది. హస్తం పార్టీ గూటికి చేరుతున్న ఎమ్మెల్యేలతో బలహీన పడుతున్నది. దీంతో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పై ఫోకస్ పెట్టింది. బీసీ ఎమ్మెల్యేకు గాలం వేసిందా.. ఉచ్చులోకి లాగేందుకు రాయబారాలు పంపిందా ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే పార్టీ మార్పు ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇచ్చిన వివరణ ఏంది ఏంటి ఆ కథ.మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలంగాణ పాలిటిక్స్ లో పరిచయం అక్కర్లేని నేత. అందరికీ సుపరిచితుడు. ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచారు. పిల్లలనుంచి పెద్దల వరకు ఆత్మీయంగా పలకరించే వ్యక్తి. ఆపదలో ఉంటే నేనున్నాననే మంచి మనసున్న నేత. కరీంనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వెలమల కోటాలో పాగా వేసిన బీసీ నేతగా చరిత్ర సృష్టించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈయన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డైరెక్ట్ గా విపక్షాలపై విరుచుకుపడేవారు. రివర్స్ అటాక్ చేస్తే అదే స్థాయిలో తిప్పి కొట్టేవారు. నాలుగో సారి ఎమ్మెల్యే గెలిచిన తర్వాత సైలెంట్ అయ్యారు. అప్పట్లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసి అందరూ దృష్టిని ఆకర్షించారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఈ ఎమ్మెల్యే స్వరం మూగపోయింది. కాంగ్రెస్ గాలిని తట్టుకొని బీఆర్ఎస్ వ్యతిరేకతను అధిగమించి ఎమ్మెల్యేగా బండి సంజయ్ పై తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. 2023లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో టెన్షన్ లో పడ్డారు. ఎంతైనా మంత్రిగా పనిచేసిన నేత. ఆ దర్పం వేరు. కనుసైగలతో అధికారులను ఆదేశిస్తే ఆగమేఘాలమీద పనులు జరిగేవి. కాలం ఎప్పటికీ ఒకేలా ఉండదు. బండ్లు ఓడలు ఓడలు బండ్లు అన్నట్లు కాలం సాగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆరు నెలలుగా గంగుల సైలెంట్ అయ్యారు. పార్టీ మారుతారు అని ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అప్పట్లో దీన్ని గంగుల కొట్టి పారేశారు. ఎన్నికలు ముగిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ పై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగానే ఇన్నాళ్లు బీఆర్ఎస్కు కంచుకోటగా ఉన్న కరీంనగర్ జిల్లాలో ఆ పార్టీని దెబ్బతీసే స్ట్రాటజీకి పదును పెడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో తొలి వికెట్ పడగొట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అత్యంత సన్నిహితుడు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. నెక్స్ట్ టార్గెట్ గంగుల కమలాకర్



అని పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత గంగుల ముభావంగా ఉంటున్నారు. పార్టీ మారతారని ప్రచారం జరిగింది. కరీంనగర్లో గంగుల అనుచరులపై భూకబ్జా కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే కొందరు జైలుకెల్లారు. దీంతో పార్టీ మారితేనే మంచిదని ఒత్తిడి వచ్చిందట. ఎక్కడ డైరెక్ట్ గా చెప్పలేదు. ఇంటర్నల్ సర్కిల్లో టాక్ నడిచింది.

చేరికలపై ప్రస్తావించిన కార్పొరేటర్లతో ఆగస్టులో ఏదైనా జరగవచ్చు అని చెప్పారట. తెలంగాణ పటిష్టతపై బిజెపి ఆలోచన ఎలా ఉందో తెలియదని, రెండు నెలల వరకు ఆగుదామని చెప్పినట్లు పొలిటికల్ సర్కిల్లో వినిపించింది. ఇదే సమయంలో కాంగ్రెస్ కి వెళ్తే కొత్తగా ఒరిగేదేమి ఉంటుందని నిర్వేదం వ్యక్తం చేశారట. అందులోకి వెళ్లిన మంత్రి పదవి ఇవ్వరు కదా అని కార్యకర్తల సమావేశంలో ప్రస్తావించడం గమనించదగ్గ విషయం.ఇటీవల మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక మాజీ మంత్రి కాంగ్రెస్ లోకి వస్తారని మీడియా చిట్ చాట్ లో హింట్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో గెలిచిన మాజీ మంత్రులు ఇద్దరే. అందులో ఒకరు కేటీఆర్ మరొకరు గంగుల కమలాకర్. గంగుల కాంగ్రెస్ లో చేరుతారని ప్రచారం బలంగా జరిగింది. విలేకరులు అడిగితే మాత్రం కాంగ్రెస్లో చేరే ఉద్దేశం లేదు అని స్పష్టం చేశారు. ఆ అవసరం కూడా లేదని చెప్పారు. ఇటీవల కార్పొరేటర్లను తీసుకొని ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడవద్దని, భవిష్యత్ మనదేనని భరోసా కల్పించారు కేసీఆర్. అధైర్యపడవద్దని ప్రజల పక్షాన నిలబడి కొట్లాడాలని చెప్పారట. ఆ తర్వాత కూడా పార్టీ మారే అంశంపై ప్రచారం ఆగలేదు. కాంగ్రెస్కు చెందిన కీలక నేత కరీంనగర్ కు వస్తే గంగుల కమలాకర్ ఇంట్లోనే భోజనం చేసేవారని, దీంతో గంగులను కాంగ్రెసులోకి ఆహ్వానించేందుకే సీఎం రేవంత్ రెడ్డి రాయబారం పంపారనే చర్చ సాగింది ఈనెల 23న కేసీఆర్ ను కలిసిన తర్వాత గంగుల వారం రోజులపాటు ఫారిన్ టూర్ వెళ్లారు. ఇక్కడికి వచ్చిన తర్వాత ఏమి జరుగుతుందో వేచి చూడాలి. ప్రస్తుతానికి పార్టీ మారే ఉద్దేశం లేదన్న గంగుల కమలాకర్ భవిష్యత్తులో ఇదే మాటకు కట్టుబడి ఉంటారో లేదో చూడాలి మరి. రాజకీయంలో ఏదైనా సాధ్యమే..


# నీట్... డార్క్ వెబ్ సైట్ కు లింకేంటీ...

హైదరాబాద్: జూన్ 18న యూజీసీ నిర్వహించిన నెట్ పరీక్ష పత్రం ఆదివారం(జూన్ 16న) లీక్ చేసినట్లు సీబీఐ గుర్తించింది. ఆ తర్వాత దానిని ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం డార్క్‌నెట్‌లో అమ్మకానికి ఉంచారని పేర్కొంది. ప్రాథమిక దర్యాప్తులో ఈ విషయాలను గుర్తించింది. నెట్‌లో అక్రమాలు జరిగాయని కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి చెందిన జాతీయ సైబర్ నేర హెచ్చరికల విశ్లేషణ విభాగం కూడా యూజీసీకి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగానే యూజీసీ నెట్ పరీక్షను రద్దు చేసింది. అయితే ఇప్పుడు ఈ ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. డార్క్‌నెట్ అంటే ఏమిటి అది ఎలా పనిచేస్తుంది అనే వివరాలు తెలుసుకుందాం..డార్క్ నెట్‌ను డార్క్ వెబ్ అని కూడా పిలుస్తారు. ఇది రహస్య వెబ్‌సైట్‌ల కేంద్రం. దీనిని ఎన్‌క్రిప్టెడ్ ఛానెల్‌ల ద్వారా మాత్రమే యాక్సెస్ చేస్తారు. ప్రత్యేకమైన వెబ్ బ్రౌజర్ ద్వారా మాత్రమే యాక్సెస్ చేసే ఇంటర్నెట్ సైట్‌ల సముదాయం. ఇంటర్నెట్ కార్యకలాపాలను రహస్యంగా ఉంచడానికి దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు.డార్క్ వెబ్ ఆనియన్ రూటర్ ద్వారా రహస్యంగా పనిచేస్తుంది. రహస్య కమ్యూనికేషన్‌ను ప్రారంభించడానికి ఉచిత, ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్. దొంగిలించడానికి ఉపయోగిస్తారు. డార్క్‌నెట్ దాని ఎండ్?టు?ఎండ్ ఎన్‌క్రిప్షన్ కారణంగా అందరూ చూడలేరని నిపుణులు అంటున్నారు. డార్క్‌నెట్ టోర్, ఫ్రీనెట్, ఐ2పి, టెయిల్స్ వంటి ప్రత్యేక బ్రౌజర్ల ద్వారా మాత్రమే యాక్సెస్ చేయవచ్చు. టోర్ వంటి గోప్యత?కేంద్రీకృత బ్రౌజర్ ప్రాక్సీ సర్వర్ల ద్వారా వెబ్‌పేజీ అభ్యర్థనలను రూట్ చేస్తుంది. దీంతో బ్రౌస్ చేసినవారి ఐపీ అడ్రస్‌లను కూడా గుర్తించలేం.డార్క్‌నెట్ నిషేధిత వస్తువుల అమ్మకం, కొనుగోలు కోసం ఉద్దేశించిన ఒక రహస్య వేదికగా మారింది. డ్రగ్స్, ఆయుధాలు, అశ్లీల కంటెంట్, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు. అనామక కవర్‌ను అందించగల సామర్థ్యం కారణంగా, ప్లాట్‌ఫారమ్ ప్రతీ రకమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలలో వ్యవహరించే నేరస్థులకు సురక్షితమైన స్వర్గధామంగా మారింది. బిట్‌కాయిన్ వంటి క్రిప్టోకరెన్సీల పరిణామంతో విషయం సంక్లిష్టంగా మారుతుంది. ఇది పూర్తిగా చట్టపరమైన కారణాల కోసం గోప్యత అవసరమయ్యే వ్యక్తులచే కూడా ఉపయోగించబడుతుంది. భారతదేశంతో సహా అనేక దేశాలలో డార్క్‌నెట్ బ్రౌజర్లు చట్టవిరుద్ధం కానప్పటికీ, వాటి ఉపయోగం తరచుగా కార్యకలాపాలను దాచిపెట్టే ఉద్దేశాన్ని సూచిస్తుంది. బ్లాక్ చేయబడిన సోషల్ మీడియా లేదా డార్క్‌నెట్‌లో నిషేధించబడిన వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేయడం వలన ప్రభుత్వ అధికారుల నుంచి చట్టపరమైన పరిణామాలకు దారితీయవచ్చు.నెట్ పేపర్ పరీక్షకు మూడు రోజుల ముందే డార్క్ నెట్‌లో లీక్ అయినట్లు గుర్తించిన నేపథ్యంలో ఇప్పుడు నీట్ పరీక్షలో అవకతవకలకు కూడా డార్క్ నెట్‌కు సంబంధం ఉండి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవైపు నీట్ అవకతవకలపై దుమారం కొనసాగుతున్న సమయంలోనే నెట్ పేపర్ లీక్‌కు సంబంధించి షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో కేంద్రం నెట్ పేపర్ లీక్‌పై దర్యాప్తు చేస్తున్నట్లుగా నీట్ అవకతవకలపై దర్యాప్తు చేయించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది

# పారిపోయిన గిరిధర్ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు

హైదరాబాద్: జూన్ 4న దండకారణ్య స్పెషల్ జనరల్ కమిటీ సభ్యుడు మరియు వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో సభ్యుడు గిరిధర్ మరియు అతని భార్య సౌత్ గడ్చిరోలి డివిజన్ కమిటీ కార్యదర్శి సంగీత పార్టీ నుండి సమాచారం లేకుండా పారిపోయి గడ్చిరోలి జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. గిరిధర్ పార్టీకి రాసిన లేఖలో.. నేటి పరిస్థితుల్లో నేను ఉద్యమాన్ని నడిపించలేకపోతున్నానని రాశారు. దీంతో గత 28 ఏళ్లుగా గడ్చిరోలిలో విప్లవోద్యమంలో పాల్గొంటూనే దశలవారీగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చేరుకున్నాం.. పోలీసుల ఎదుట లొంగిపోవాలని నిర్ణయించుకున్నాం. సంగీత గత 23 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో పలు బాధ్యతలు నిర్వహిస్తూ డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఎదిగారు. అయితే ఇప్పుడు వారిద్దరూ తమ విప్లవ జీవితాన్ని విడిచిపెట్టి, ఇబ్బందులకు భయపడి పారిపోయి, తమ స్వార్థం కోసం, తమ స్వార్థం కోసం ప్రజలకు మరియు పార్టీకి ద్రోహం చేయడం చాలా ఖండించదగినది. వారిద్దరి ప్రజావ్యతిరేక మరియు పార్టీ వ్యతిరేక చర్యను ఖండిస్తూ, అలాంటి పరారీలో ఉన్న వ్యక్తిని ఎప్పటికీ క్షమించవద్దని మా పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో ప్రజలను అభ్యర్థిస్తోంది. ఈ రోజు వారిద్దరూ గడ్చిరోలి జిల్లా విప్లవ చరిత్రలో చెత్తబుట్టలో పడేసిన ఎందరో పరారీలో చేరారు. గడ్చిరోలి జిల్లా విప్లవ చరిత్రలో 1980 నుంచి ఇప్పటి వరకు వందలాది మంది ప్రజల కోసం తమ రక్తాన్ని ధారపోసి తమ విలువైన ప్రాణాలను అర్పించారు. కామ్రేడ్ పెద్ది శంకర్ నుండి కామ్రేడ్లు జోగన్న, మలేష్, వినయ్, బసు వరకు ఎందరో యోధులు తమ రక్తంతో తమ ధైర్యాన్ని ప్రదర్శించి గడ్చిరోలి విప్లవ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని జోడిస్తున్నారు. విప్లవోద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టకాలాలను ఎదుర్కొని చివరి శ్వాస వరకు ప్రజల కోసం, ప్రజల కోసం పనిచేశారు. ఈ వ్యక్తులు ప్రజల ప్రేమ మరియు విశ్వాసాన్ని గెలుచుకున్నారు. విప్లవోద్యమంలో మన విప్లవ కార్యకర్తలే కాకుండా గ్రామాల నుంచి ప్రజాసంఘాల కార్యకర్తల నుంచి ప్రజల వరకు ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి పార్టీ కేడర్కు, జిల్లాకు చెందిన కొత్త సైనికులకు ఆదర్శప్రాయమైన బాటలు వేశారు. జిల్లా కొత్త చరిత్ర సృష్టిస్తోంది. మరోవైపు, శత్రువుల అణచివేతకు, ఊచకోతకు భయపడిన కొందరు వ్యక్తులు త్యాగ స్ఫూర్తితో పోలీసుల ముందు లొంగిపోతున్నారు. అయితే ఇలాంటి వారిని చరిత్ర ఎప్పటికీ క్షమించదు. ఈ పాతికేళ్ల వ్యవస్థను మార్చి దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించాలంటే విప్లవం లేకుండా మార్పు అసాధ్యం. బలమైన మరియు దోచుకుంటున్న రాష్ట్ర యంత్రాంగానికి వ్యతిరేకంగా పోరాడడం ద్వారా కొత్త క్రమాన్ని స్థాపించడానికి కొనసాగుతున్న గొప్ప విప్లవం అనేక అసమాన త్యాగాలను కోరుతుంది. వాటి నుంచి వెనక్కు తగ్గితే వ్యవస్థ ఎప్పటికీ మారదు. గిరిధర్ 1996లో విప్లవోద్యమంలో చేరి పలు బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారు. విప్లవోద్యమం పట్ల సానుభూతితో, దానికి మద్దతుగా, మిత్రాజన్ పార్టీని నమ్ముకుని జిల్లాలోని సామాన్య ప్రజలతో పాటు చాలా మంది గిరిధర్తో పరిచయం ఏర్పడింది. ప్రజలు విప్లవం కోసం వారు చేయగలిగినదంతా చేసారు మరియు చేస్తున్నారు. ఈ సుదీర్ఘ కాలంలో చాలా మంది దుష్టశక్తుల బారిన పడ్డారు. ఈ ప్రజలందరూ అనేక సమస్యలను ఎదుర్కొన్నారు మరియు ఎదుర్కొంటున్నారు. పోలీసుల దౌర్జన్యానికి కొందరు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఆ ప్రజలందరి త్యాగం, సహకారం వల్లనే జిల్లా విప్లవోద్యమం ముందుకు సాగుతోంది. కానీ మధ్యమధ్యలో గిరిధర్ లాంటి పరారీలో ఉన్న ద్రోహం వల్ల విప్లవోద్యమం చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. కష్టమైన మరియు పొడవైన మార్గం గుర్రం యొక్క బలాన్ని పరీక్షిస్తుంది. అదేవిధంగా, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ప్రతి విప్లవకారుడిని పరీక్షిస్తుంది. ఈ పరీక్షలో దృఢంగా మరియు నిజాయితీగా ఉండేవారు కష్టాలను నిర్భయంగా ఎదుర్కొంటారు. విప్లవాన్ని విజయవంతం చేసేవారు వీరే. నేడు, పరారీలో ఉన్న గిరిధర్ ను ప్రజలు క్షమించరని మావోయిస్టు పార్టీ పేర్కొంది.

# కరీంనగర్ కోటా నుంచి జీవనరెడ్డి...?



హైదరాబాద్: రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాలు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పదవీగండం పొంచి ఉందా అంటే అవుననే అంటున్నాయి గాంధీభవన్ వర్గాలు. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడమే పొన్నం పదవికి ముప్పు తెచ్చిందని అంటున్నారు. సంజయ్ చేరికను వ్యతిరేకిస్తూ పదవికి, పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అధిష్టానం బుజ్జగిస్తోంది. అయితే రెండు రోజులపాటు జరిపిన సంప్రదింపులతో జీవన్‌రెడ్డి మెత్తబడలేదు. దీంతో ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు నేతలు. దీంతో రంగంలోకి దిగిన కేసీ.వేణుగోపాల్ ఎమ్మెల్సే జీవన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. మంత్రి పదవి ఆఫర్ చేయడంతో రాజీనామా విషయంలో జీవన్‌రెడ్డి పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల అనంతరం డిసెంబర్ 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. మరో 11 మంది మంత్రులు ప్రమాణం చేశారు. ఈ క్రమంలో మంత్రి పదవుల ఎంపిక ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోటాలో శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ను పదవులు వరించాయి. సీనియర్ నేత అయిన జీవన్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్‌ను మంత్రి పదవి వరించింది. జీవన్‌రెడ్డి గెలిచి ఉంటే.. పొన్నంకు అవకాశం దక్కేది కాదు.జగిత్యాలలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరడంతో సీనియన్ నేత జీవన్‌రెడ్డి పదవితోపాటు పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఆయనను బుజ్జగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దిగింది. ఏఐసీసీ నేత కేసీ. వేణుగోపాల్ జీవన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి మంత్రి పదవి ఆఫర్ చేశారు.ఇదిలా ఉండగా, రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో మిగిలిన 6 పదవులను భర్తీ చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. ఎవరెవరికి పదవులు ఇచ్చేది అధిష్టానంతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో జీవన్‌రెడ్డికి మంత్రి పదవి అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడో నేతకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తే.. పొన్నంను తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. అలా కాకుండా పొన్నం ప్రభాకర్‌ను ఉమ్మడి మెదక్ జిల్లా కోటాలో పరిగణిస్తే.. జీవన్‌రెడ్డికి లైన్ క్లియర్ అయినట్లే అని తెలుస్తోంది. ఈ విషయంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# పీసీసీ పదవికి సామాజిక వర్గాల లెక్కలు

వరంగల్: తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మున్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్ లో సోనియాగాంధీ ని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ యాష్కి కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ అది ప్రచారంగానే ఉంది. లోక్ సభ ఎన్నికలు అయిపోయాయి 27వ తేదీతో అంటే గురువారంతోనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడై 3 సంవత్సరాలు పూర్తయింది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పీసీసీ చీఫ్ పదవికాలం 3 సంవత్సరాలు. ఆ తర్వాత కొత్త వారిని నియమించాల్సి ఉంటుంది. లేదా పొడిగించవచ్చు. అయితే, సీఎంగా, పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి? పీసీసీ చీఫ్ పోస్టును మరొక నేతకు కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు.నిజానికి అసెంబ్లీ ఎన్నికలు పూర్తవ్వగానే తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త బాస్ వస్తారని అంతా ఊహించారు. కానీ లోక్ సభ ఎన్నికలు వెంటనే ఉండటంతో రేవంత్ రెడ్డినే అధిష్టానం కంటిన్యూ చేసింది. దీంతో ఇప్పుడు మార్పు అనివార్యం కాగా? రేవంత్ రెడ్డి కూడా సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని, కొత్త పీసీసీ చీఫ్ నిర్ణయంపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ కోరారు. బీసీ లేదా ఎస్సీ సామాజికవర్గ నేతకు పీసీసీ దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పీసీసీ చీఫ్ ఆశావహుల్లో ఉన్నారు.ఎస్సీ సామాజిక వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి సీతక్క, బలరాం నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. రేవంత్ ఛాయిస్ గా మంత్రి సీతక్క పేరు తెర మీదకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గిరిజన మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగించటం ద్వారా సానుకూలత పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేస్తున్నారు. మరోవైపు పార్టీ జాతీయ స్థాయి పోస్టులుసైతం తెలంగాణ నేతలకు దక్కే అవకాశం ఉంది. సిడబ్ల్యూసీ, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ పోస్టులకోసం నేతలు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

# సోషల్ మీడియా వేదికగా ఇండియా కూటమి

హైదరాబాద్: దేశంలో 18వ లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. వరుసగా మూడోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే విపక్ష ఇండియా కూటమి అధికార ఎన్డీఏపై యుద్ధం మొదలు పెట్టింది. వాస్తవానికి ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ ఎంపీ సీట్లు తగ్గాయి, అదే సమయంలో కాంగ్రెస్ సీట్లు పెరిగాయి. ఇండియా కూటమి బలం పుంజుకుంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి బీజేపీని బలహీన పర్చడమే లక్ష్యంగా ఇండియా కూటమి ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతోంది.బీజేపీకి బలంగా భావించే సోషల్ మీడియానే ఇప్పుడు ఇండియా కూటమి వేదికగా చేసుకుంది. సైలెంట్‌గా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం మొదలు పెట్టింది. ఇటీవల ఐఆర్‌సీటీసీ కొత్త నిబంధనలు అంటూ విస్తృతంగా ప్రచారం చేసింది. వ్యక్తిగత ఖాతా ఉన్నవారు ఇతరులకు టికెట్ బుకింగ్ చేస్తే జైలుకు వెళ్తారని సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేశారు. అయితే దీనిపై రైల్వే శాఖ వివరణ ఇచ్చుకుంది. ఇందులో వాస్తవం లేదని, తప్పుడు వార్తలు నమ్మొద్దని సూచించింది. కానీ, అప్పటికే ప్రజల్లో కేంద్రంపై ఆగ్రహం వ్యక్తమైంది.ఇక సోషల్ మీడియా వేదికగానే జీఎస్టీపైనా ప్రచారం మొదలు పెట్టారు. గతంలో కూడా అనేక రకాల పన్నులు ఉండేవి. కానీ, కేంద్రం ఈ పన్నులన్నీ కలిసి జీఎస్టీ పేరుతో ఒకే గాటికి తెచ్చింది. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలు చేస్తోంది. కానీ, దీనిపై విపక్ష ఇండియా కూటమి ఇప్పుడు కేంద్రం భారీగా పన్నులు విధిస్తోందని ప్రచారం మొదలు పెట్టింది. గతంలో వేర్వేరు పన్నులు కట్టినా అవి మనకు తెలిసేవి కావు. కానీ బీజేపీ జీఎస్టీ విధానంతో పౌరులు ఎంత పన్ను చెల్లిస్తున్నార్న విషయం తెలిసేలా చేసింది. దీనినే ఇపుపడు విపక్ష కూటమి తమకు అనుకూలంగా మార్చుకుంటోంది. కేంద్రం జీఎస్టీ రూపంలో భారీగా పన్నులు వసూలు చేస్తోందని ప్రచారం చేస్తున్నాయి. తద్వారా కేంద్రంపై విషం చిమ్మే ప్రయత్నం జరుగుతోంది.ఇక కేంద్రం వసూలు చేస్తున్న టోల్ ట్యాక్స్‌పైనా విపక్షాలు ప్రచార జోరు పెంచాయి.ఎన్నికలు ముగిసిన వెంటనే జూన్ 1 అర్ధరాత్రి నుంచి టోల్ చార్జీలు 5 శాతం పెరిగాయి. దీంతో ఇప్పుడు దీనిని కూడా విపక్ష కూటమి తనకు అనుకూలంగా, కేంద్రంపై వ్యతిరేకంగా ప్రచారం చేసుకుంటున్నాయి. అటల్‌బిహారి వాజ్‌పేయి అమలు చేసిన స్వర్ణ చతుర్భుజి పథకంలో భాగంగా ప్రధాని మోదీ రోడ్ల విస్తరణకు అనేక చర్యలు చేపట్టారు. మోదీ ప్రధాని అయ్యాక వేల కిలోమీటర్ల రోడ్లు విస్తరణకు నోచుకున్నాయి. గతంలో ఉన్న గతుకుల రోడ్లు కనిపించడం లేదు. దూర భారం చాలా వరకు తగ్గింది. రెండు మూడు గంటల్లోనే వందల కిలోమీటర్లు ప్రయాణించ గలుగుతన్నారు. సౌకర్యాలు మెరుగుపర్చిన నేపథ్యంలో రహదారుల నిర్వహణకు అయ్యే చార్జీలను కూడా కేంద్రం వాహనదారుల నుంచే వసూలు చేస్తుంది. అందుకే రోడ్లు అందరికీ సౌకర్యంగా ఉంటన్నాయి. పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా టోల్ చార్జీలను కూడా కేంద్రం సవరిస్తోంది. దీనిని కూడా విపక్షం తమకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటోంది.ఇలా అనేక కార్యక్రమాలపై కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విపక్ష పార్టీలు సోషల్ మీడియా వేదికగా మెల్లిగా జనంలోకి చొప్పిస్తున్నాయి. ఉన్నఫలంగా ప్రభుత్వానికి ఏమీ కాకపోయినా.. రాబోయే రోజుల్లోఇవి బీజేపీకి నష్టం కలిగిస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గనులపై కిం కర్తవ్యం...

హైదరాబాద్: బొగ్గు గనుల వేలంపై కేంద్రం పట్టుబడుతోంది తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం ఘాటుగా స్పందించింది. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ సర్కార్ ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. అందుకే జూన్ 30 నాటికి కనీసం ఆరింటికయినా వేలం పూర్తి చేయాలని స్పష్టం చచేసింది. ఓ పక్క కేంద్రం తీరును రాష్ట్ర కాంగ్రెస్ దుయ్యబడుతుండగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది కేసీఆర్ తీరు. అంతేకాదు బొగ్గు గనుల వేలం విషయంలో బీఆర్ఎస్ డబుల్ డ్రామాను ఇప్పుడు జనం గమనిస్తున్నారు. పదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చీ రాగానే బీఆర్ఎస్ 80 మిలియన్ టన్నుల నిక్షేపాలు ఉన్న అది పెద్ద తాడిచెర్ల బొగ్గు గనిని ఏఎంఆర్ అనే ఓ ఆంధ్రాకంపెనీకి 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేశారు కేసీఆర్. సింగరేణికి అది కోలుకోలేని దెబ్బ తీసినట్లయింది. 2015లో అప్పటి మోదీ ప్రభుత్వం తెచ్చిన మినరల్స్ అండ్ మైన్స్ చట్ట సవరణకు పార్లమెంట్ లో బీఆర్ఎస్ మద్దతు కూడా ఇచ్చింది. గతేడాది కూడా కోయగూడెం, సత్తుపల్లి ఓసీపీలకు వేలం పెడితే సింగరేణిని నాటి బీఆర్ఎస్ సర్కార్ వేలంలో పాల్గొనకుండా చేయడంతో రెండు ప్రైవేటు కంపెనీలు వాటిని దక్కించుకున్నాయి. పైగా ఆ రెండు సంస్థలు కూడా గులాబీ బాస్ కు కావలసిన వారికే దక్కాయనే ఆరోపణలు ఉన్నాయి.నోటిఫై చేసిన 11 గనుల్లో కనీసం ఆరింటికైనా ఈ నెల 30వ తేదీలోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ఈ నెల 16న కేంద్ర గనుల శాఖ నుంచి రాష్ట్రానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంత తక్కువ డెడ్‌లైన్‌తో కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నదనే కోణం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆరాతీసింది. దీంతో కేసీఆర్ ప్రభుత్వ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేంద్రం నుంచి వచ్చిన తాజా ఉత్తర్వుల అనంతరం వేలం ప్రక్రియను ఆపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవడంలేదంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో అప్పటి వాస్తవం వెలుగులోకి రావడం గమనార్హం. గనుల వేలానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, స్పష్టమైన నిర్ణయం తీసుకున్నదీ రాష్ట్ర ప్రభుత్వమే అనేది ఇప్పుడు కీలకంగా మారింది.అప్పట్లో కేసీఆర్ సర్కార్ కేంద్రంలోని మోదీ సర్కార్ కు అనుకూలంగా ఉన్నందునే ఇప్పుడు వేలం ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశిస్తూ డెడ్ లైన్ విధించాల్సి వచ్చిందని కాంగ్రెస్ చెబుతోంది. రాష్ట్రంలో విలువైన ఖనిజ సంపదను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బయటపడడంతో దానికి ప్రత్యామ్నాయం ఏంటనేది ఇప్పుడు అధికారులకు సవాలుగా మారింది. బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని ఖనిజ సంపదను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందనే ఆరోపణలకు ఈ అంశాలు బలం చేకూరినట్లయింది. ఖనిజ సంపదను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకే అప్పట్లో కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నది బహిర్గతమైంది. వాస్తవాలు ఇలా ఉండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. కొత్తగా ఇప్పుడే బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నట్లు చేస్తున్న ట్వీట్లపై కార్మికులతో పాటుకార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. బొగ్గు గనులపై బీఆర్ఎస్ది డబుల్ గేమ్ అని ఫైర్ అవుతున్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి



మంథని: మంథని మండలం గుంజపడుగు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ నల్ల సంతోష్ కుమార్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు సంతోష్ మంథని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి. అతను గుంజపడుగు గ్రామంలోని సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా గత మూడు సంవత్సరాలు నుండి విధులు నిర్వహిస్తున్నాడు. తన విధిలో భాగంగా గురువారం అర్ధరాత్రి పనిలో ఉండగా, ఇద్దరు దుండగులు వచ్చి నువ్వు సత్తిరెడ్డి వా అని అడుగుతూ... సంతోష్ కాదని సమాధానం తెలపడంతో అక్కడికి వచ్చిన అగాంతకులు సత్తిరెడ్డి ఎక్కడ ఉన్నాడు నువ్వెందుకు డ్యూటీ కి వచ్చావని అతనిపైన దాడి చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ఇద్దరు దుండగులు బాధితుడు సెల్ ఫోన్ సైతం తీసుకెళ్లారని బాధితుడు తెలిపారు.

# ఫైనల్స్ లో పోటా పోటీ

న్యూయార్క్: గయానా వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి మూడోసారి ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకుంది. రోహిత్ సేన రేపు జరిగే ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌కి బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్ మైదానం ఆతిథ్యం ఇస్తోంది. భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా దక్షిణాఫ్రికాతో ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి ప్రకటన చేయడంతో మ్యాచ్‌లో ఉత్కంఠ పెరిగింది.దక్షిణాఫ్రికాతో ఫైనల్ మ్యాచ్ గురించి బార్బడోస్ చేరుకోవడానికి ముందు గయానాలో ప్రకటన చేసిన రోహిత్ శర్మ.. ప్రపంచకప్ గెలుస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశాడు. సెమీ-ఫైనల్ మ్యాచ్ తర్వాత 2013 నుంచి నిరీక్షణను ముగించాలనుకుంటున్నారా అని అడిగినప్పుడు, రోహిత్, 'మేం మా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రయత్నిస్తాం. జట్టు మంచి రిథమ్‌లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటి వరకు చూపిన ప్రదర్శనను ఫైనల్స్‌లోనూ నిలబెట్టుకోవాలనే ఆశ ఉంది. ఫైనల్‌కు ముందు దక్షిణాఫ్రికా శిబిరంలో కలకలం సృష్టించిన రోహిత్ శర్మ ఈ ప్రకటన చేయడంతో మొత్తం జట్టుతో కలిసి గయానా నుంచి బార్బడోస్ చేరుకున్నాడు.హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఇలా ఆటగాళ్లంతా ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వచ్చి టీమ్ బస్సు ఎక్కి బార్బడోస్‌కు చేరుకున్నారు. భారత ఆటగాళ్లు విమానాశ్రయం నుంచి టీమ్ బస్సు ఎక్కి హోటల్‌కు చేరుకున్నారు.

బార్బడోస్‌లో భారత్-ఆఫ్రికా రికార్డు.. టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్ పోరులో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా జట్లు బార్బడోస్‌లో తొలిసారి టీ20 క్రికెట్‌లో తలపడనున్నాయి. ఇంతకుముందు ఇక్కడ టీమ్ ఇండియా కేవలం 3 మ్యాచ్‌లు మాత్రమే ఆడగా అందులో 1 మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. 2010 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌పై భారత్ తడబడింది.

ఈ రెండు మ్యాచ్‌లలో ఓడిపోయింది.దక్షిణాఫ్రికా గురించి చెప్పాలంటే.. ఇక్కడ జరిగిన 3 టీ20 మ్యాచ్‌ల్లో సౌతాఫ్రికా 2 గెలిచింది. 2010లో బార్బడోస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా ఈ మూడు మ్యాచ్‌లు ఆడింది. అంటే 2024లో దక్షిణాఫ్రికా జట్టు బార్బడోస్‌లో మ్యాచ్ ఆడడం ఇదే తొలిసారి.

# పర్యావరణహితం లక్ష్యంగా బిజెపి పార్టీ ఆద్వర్యం అమ్మ పేరుతో ఒక్క చెట్టు

**తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యం**

**పార్టీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ**

హైదరాబాద్ జూన్ 29: డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పర్యావరణహితం లక్ష్యంగా అమ్మ పేరుతో మొక్కలు నాటేలా గొప్ప కార్యక్రమానికి పిలుపునిచ్చింది. శుక్రవారం పార్తి కార్యాలయం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో పార్టీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ పార్టీ అధికార ప్రతినిది రాని రుద్రమ, యువమోర్చ రాష్ట్ర అద్యక్షులు మహేందర్ తో కలిసి మాట్లాడారు. ఇందులో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్ధారించడం జరిగిందని చెప్పారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున భారత ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్కులో ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక్క చెట్టు ) పేరుతో ఒక మొక్కను నాటారు. కాశ్మీర్ కోసం శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు 1953, జూన్ 23న బలిదానమయ్యారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1949లో నెహ్రూ పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాఖత్ అలీ ఖాన్‌తో జరిపిన ఢిల్లీ ఒప్పందం (ఆర్టికల్ 370) అనంతరం ఏప్రిల్ 6, 1950 న ముఖర్జీ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి, బయటికి వచ్చారు. 1951 అక్టోబరు 21న భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించి, 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో కోల్‌కతా పార్లమెంట్ స్థానం నుంచి ఎన్నికయ్యారు. కశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, అధికారాలు, స్వయం ప్రతిపత్తిని ముఖర్జీ గారు తీవ్రంగా వ్యతిరేకించారు.

జమ్మూ కశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు(ఆర్టికల్-370) కోసం అవిశ్రాంతంగా పోరాడి, దేశ సమగ్రత కోసం శ్రమించారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా, ఆ మహనీయుడి సేవలను స్మరించుకునేలా మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసేలా భారతీయ జనతా పార్టీలో వివిధ కమిటీలను నియమించడం జరిగింది. జూన్ 29, 30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లల్లో సమావేశాలు నిర్వహించి, ఆ సమావేశాల్లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు దేశం కోసం చేసిన బలిదానం గురించి ప్రజలకు వివరించడంతో పాటు ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తాం. జులై 5, 6 తేదీల్లో జిల్లా కేంద్రాల నుంచి మండల స్థాయిలోని శక్తి కేంద్రాలకు పార్టీ శ్రేణులు వెళ్లి ప్రతి బూత్ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అమలు చేస్తాం. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో ఆర్టికల్ 370 ను తొలగించి జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో కలపడం ద్వారా దేశాన్ని ఒక బలమైన? ఐక్య దేశంగా చూడాలనే డాక్టర్ ముఖర్జీ కలను సాకారం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్ పరిధిలో పది చొప్పున మొక్కలు అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్ పరిధిలో పది చొప్పున మొక్కలు నాటాలని పార్టీ నిర్ణయించింది. రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీకి చెందిన వివిధ మోర్చాల నుంచి కమిటీలు ఏర్పాటు చేసి, కమిటీ సభ్యుల నుంచి ప్రజలకు మొక్కలు వితరణ చేయాలని పార్టీ నిర్ణయించింది.

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జీవిత విశేషాలు, కశ్మీర్ కోసం వారు చేసి బలిదానం, దేశం కోసం త్యాగం చేసిన ముఖర్జీ గారి సేవలను స్మరించుకునేలా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై విజయవంతం చేసేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న

**సిద్దిపేట టాస్క్ ఫోర్స్.. రాజగోపాలపేట పోలీసులు**

సిద్దిపేట: ప్రఖాతా వాగులో నుండి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుక రవాణా చేస్తున్న పరమేశ్వర్, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఇ-4944, వి. మహేందర్, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఓ-8126, జి. పరమేశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఇ-8077, పై ముగ్గురి నివాసం ఖాతా గ్రామం, మూడు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు ఖాతా గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన రాజగోపాలపేట పోలీసులు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మత్తుకు యువత దూరంగా ఉండాలి

**:మంత్రి జూపల్లి**

హైదరాబాద్ జూన్ 29: అంతర్జాతీయ మారక ద్రవ్యాల దురాలవాటు – అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శిల్ప కళా వేదికలో మత్తుకు యువత దూరంగా ఉండాలి డ్రగ్ రహిత తెలంగాణా అనే నినాదం తో పోలీస్ శాఖా ఆద్వర్యంలో బాలికలు నృత్య ప్రదర్శన సభికులందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత యువత మాదకద్రవ్యాల మత్తులో తమ విలువైన బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. కాబట్టి యువత ఈ విషయాలలో ఎంతో జాగ్రత్తగా వహించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హెచ్చరించారు. మానవ ద్రవ్యాల దురలవాట్ల పై చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను మంత్రి అభినందించారు.

# సారు... మీరు.. వెళ్లొద్దు

నల్గొండ: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణం. కనీసం రెండు, మూడేళ్లకు ఒకసారైనా బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. అయితే, తాము పని చేసిన చోట అతికొద్దిమంది మాత్రమే అక్కడే ప్రజలు, స్థానికుల మనసులను గెల్చుకుంటారు. బదిలీపై వెళ్లినప్పుడు అక్కడున్న వారంతా బదిలీపై వెళుతున్న అధికారులను చూసి బాధపడుతుంటారు. కొందరు వెళ్లొద్దంటూ వేడుకొంటూ ఉంటారు. తాజాగా ఇటువంటి అనుభవమే కొందరు ఉపాధ్యాయులకు తెలంగాణలో ఎదురైంది. ఇన్నాళ్లు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి న ఆ ఉపాధ్యాయులు బదిలీపై వెళు తుంటే.. పదుల సంఖ్యలో విద్యార్థులు వారి చుట్టూ చేరి వెళ్ళొద్దంటూ వేడుకున్నారు. తెలంగాణ లోని రెండు ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఈ ఘటనలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ మారాయి. తెలంగాణలోని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం పోలుమల్ల జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా సైదులు గడిచిన 14 ఏళ్లుగా పని చేస్తున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పడంలో టీచర్ గా కాకుండా స్నేహితుడిగా వ్యవహరిస్తూ వచ్చిన ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఆప్తుడిగా మారిపోయారు. ఆ టీచర్ ఎప్పుడు రాకపోయినా ఆ విద్యార్థులు మనసు కలత చెందుతూ ఉంటుంది. అటువంటి ఉపాధ్యాయులకు కొద్ది రోజుల కిందట బదిలీ అయింది. ఆ మాస్టారు ఇకపై రారని తెలుసుకున్న విద్యార్థులు కన్నీరు మున్నీరుగా వినిపించారు. బదిలీ అయిన ప్రాంతానికి వెళ్లేందుకు ఉపాధ్యాయుడు సిద్ధమవుతుండగా తమను వదిలి వెళ్ళవద్దు అంటూ ఉపాధ్యాయుడిని పట్టుకుని విద్యార్థులంతా ఏడ్చారు. అంతేకాకుండా పదుల సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయుడు కాళ్ళ మీద పడి మరి బోరున విలపించారు. మీరు ఇక్కడే ఉండాలి మాస్టారు అంటూ విలపించారు. ఉపాధ్యాయుడు సైదులు వెళ్లడాన్ని విద్యార్థులు జీర్ణించుకోలేక పోయారు. అయినా, సరే మాస్టారు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడం తో.. విద్యార్థులు ఉపాధ్యాయుడు సైదులుకు ఘనంగా వీడ్కోలు పలికారు. సరిగ్గా ఇటువంటి ఘటనే జనగామ జిల్లాలోనూ చోటుచేసుకుంది. జనగామ జిల్లా శామీర్పేట ప్రాథమిక పాఠశాలలో సుధీర్ అనే ఉపాధ్యాయుడు గత కొన్నాళ్ల నుంచి పని చేస్తున్నారు. ఆయనకు తాజాగా మరోచోటకు బదిలీ అయింది. సుధీర్ మాస్టారు బదిలీపై వెళుతున్న విషయం తెలుసుకున్న విద్యార్థులు గేటుకు అడ్డుగా నిలబడి వెళ్ళవద్దు అంటూ మాస్టారును వేడుకున్నారు. మీరు ఇక్కడే ఉండాలి మాస్టారు అంటూ మాస్టారుకు విజ్ఞప్తి చేశారు. కన్నీటి పర్యంతమై అడ్డుకోవడానికి ప్రయత్నించిన విద్యార్థులను చూసి సుదీర్ మాస్టర్ కళ్ళల్లో కూడా నీళ్లు తిరిగాయి. మళ్లీ వస్తానంటూ విద్యార్థులకు ధైర్యం చెప్పి ఆయన బయలుదేరి వెళ్లారు. మాస్టారు వెళ్లిన తర్వాత కూడా విద్యార్థులు కన్నీరు మున్నీరుగా విలపించిన తీరు చూసిన స్థానికులు భావోద్వేగానికి గురయ్యారు.

## కల్కి మానియా మాములుగా లేదుగా

హైదరాబాద్: 'కల్కి 2898 ఎడి'.. థియేటర్లలో విడుదల అని ప్రకటించినప్పటి నుండి ప్రభాస్ ఫ్యాన్స్‌లో హడావిడి మొదలుపెట్టారు. ముఖ్యంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య 70ఎమ్ఎమ్ థియేటర్‌లో ఏ స్టార్ హీరో సినిమా విడుదలయినా అది ఒక పండగలాగా ఉంటుంది. అలాగే 'కల్కి 2898 ఎడి షో పూర్తవ్వగానే థియేటర్లలోని ప్రేక్షకులంతా నిలబడి చప్పట్లు కొట్టారు. ఈ మూమెం ట్‌ను కూడా ఫ్యాన్స్ వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేసుకు న్నారు. 'కల్కి 2898 ఎడి'ని చూసిన తర్వాత ప్రభాస్‌ను, దర్శకుడు నాగ్ అశ్విన్‌ను తెగ ప్రశంసించేస్తున్నారు. కచ్చితంగా ఇది టాలీవుడ్‌లో తెరకెక్కిన హాలీవుడ్ లెవెల్ మూవీ అంటూ పాజిటివ్ రివ్యూలు ఇచ్చేస్తున్నారు. ఉదయం 4 గంటల షో నుండి బయటికి రాగానే సోషల్ మీడియా అంతా ఒక్కసారిగా 'కల్కి 2898 ఎడి' పాజిటివ్ రివ్యూలతో నిండిపోయింది. దీంతో కలెక్షన్స్ కూడా ఒక రేంజ్‌లో ఉండబోతున్నా యని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. కల్కి 2898 ఎడి'ని ఫస్ట్ డేనే చూడాలని చాలామంది ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయి ఉన్నారు. టికెట్ల కోసం పెద్ద యుద్ధమే చేశామంటూ వారి కష్టం గురించి చెప్పుకొ చ్చారు. అలా అందరికంటే ముందే సినిమాను చూసినవారు.. అందరూ తప్పకుండా చూడాలంటూ రికమెండ్ చేయడం మొదలుపెట్టారు.

కేవలం ఫస్ట్ డే మాత్రమే కాదు.. 'కల్కి 2898 ఎడి' సినిమా కోసం ఫస్ట్ వీకెండ్ మొత్తం టికెట్లు దొరకడం కష్టమని సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ప్రభాస్ హార్డ్‌కోర్ ఫ్యాన్స్ అయితే మూవీని ఒకసారి కాకుండా రెండు, మూడుసార్లు చూడడానికి కూడా సిద్ధమయిపోతున్నారు. ముఖ్యంగా 'కల్కి 2898 ఎడి' విషయం నాగ్ అశ్విన్ డైరెక్షన్ చాలామందిని ఆశ్చర్యపరిచిందని ఆడియన్స్ అంటున్నారు. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కిస్తానని, ప్రభాస్‌ను కొత్తగా చూపిస్తానని నాగ్ అశ్విన్ ముందే ఫ్యాన్స్‌కు మాటిచ్చాడు. కానీ మరీ ఈ రేంజ్‌లో ఉంటుందని ఊహించలేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్. ప్రభాస్ మాత్రమే కాదు.. దీపికా పదుకొనె, అమితాబ్ బచ్చన్ పాత్రలకు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా కమల్ హాసన్ క్యారెక్టర్‌ను ప్రశంసించకుండా ఉండలేకపోతున్నారు ప్రేక్షకులు. మధ్యలో వచ్చే గెస్ట్ రోల్స్ అయితే ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

# నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే

**ఐపీసీ సెక్షన్ 420 కింద కేసులు నమోదు**

**పోలీస్ కమిషనర్..**

ఖమ్మం: ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే ఐపీసీ సెక్షన్ 420 కింద కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 45 మంది ద్విచక్ర వాహనదారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందుతులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబరు ప్లేట్ లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరి చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పెర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు చేసినట్లతే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఎద్దైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ ను వంచినా, ముగుసు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశించారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేయాలని, అలాగే చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. ఇకపై నెంబర్ ప్లేట్ తారు మారు చేసినా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఎక్కడ పడితే అక్కడ సీజ్ చేయాలని ఈ మేరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, నంబర్ ప్లేట్లను బిగించిన తర్వాతే వాహనాలను ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ పై మరింత దృష్టి పెట్టాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష, లేదా జరిమానా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు.

## 100 టన్నుల చేపలు మృతి

హైదరాబాద్: పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని పెద్ద చెరువులో సుమారు 10 టన్నుల చేపలు మృతి చెందాయి. చేపల మృతికి రసాయన వ్యర్థ పదార్థాలే కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమీపంలోని పలు ఫ్యాక్టరీల నుండి వెలువడే రసాయన వ్యర్థ పదార్థాలు చెరువులో కలవడంతోనే చేపలు మృతి చెందినట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం మేరకు మత్స్యశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చెరువు నీటి శాంపిల్స్ సేకరించి టెస్టులకు పంపించారు. చెరువు నిండా కుప్పలు, తెప్పలుగా చచ్చిపోయి తేలిన చేపల్ని చూసి మత్స్యకారులు లబోదిబోమంటు న్నారు. చేపల మృతితో సుమారు కోటి రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు. 2023లో గత నైరుతి రుతుపవనాల సమయంలో మత్స్యశాఖ సరస్సులో 1.5 లక్షల చేప పిల్లలను విడుదల చేసింది. మత్స్యకారుల ఫిర్యాదు మేరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, మత్స్యశాఖ అధికారులు సరస్సును సందర్శించారు. ప్రాథమిక పరీక్ష తర్వాత, పిసిబి అధికారులు కరిగిన ఆక్సిజన్ స్థాయిలు సాధారణం కంటే తక్కువగా ఉన్నాయని, ఇది చేపల మరణానికి దారితీసిందని గుర్తించారు.. అయితే ల్యాబ్ రిపోర్టులు వచ్చిన తర్వాతే కచ్చితమైన కారణాన్ని వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. చిట్కుల్ గ్రామంలోని ఈ సరస్సుపై ఆధారపడి 100కు పైగా మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయి.

# భారత్‌దే టి20 ప్రపంచకప్

సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ..కోట్లాది మంది ప్రజల అకాంక్షలను నెరవేర్చుతూ టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. శనివారం చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో భారత్ ఏడు పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించి ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. అసాధారణ ఆటతో తొలిసారి విశ్వకప్ ఫైనల్‌కు దూసుకొచ్చిన దక్షిణాఫ్రికా చివరి వరకు గట్టిపోటీ ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. చిరస్మరణీయ ఆటతో అదరగొట్టిన టీమిండియా తన ఖాతాలో రెండో ప్రపంచకప్ ట్రోఫీని జతచేసుకుంది. ఇంతకుముందు 2007లో భారత్ తొలిసారి టి20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది. బార్బడోస్‌లోని కెన్నింగ్‌స్టన్ ఓవల్ మైదానం వేదికగా జరిగిన ఫైనల్లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. తర్వాత లక్ష్ఛేదనకు దిగిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

**ఆరంభంలోనే..**

ఊరిస్తున్న లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఆరంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ఓపెనర్ రిజా హెండ్రిక్స్ 4 పరుగులు మాత్రమే చేసి బుమ్రా వేసిన అద్భుత బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆ వెంటనే కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ కూడా ఔటయ్యాడు. 4 పరుగులు చేసిన మార్‌క్రమ్‌ను అర్ష్‌దీప్ వెనక్కి పంపాడు. దీంతో సౌతాఫ్రికా 12 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్‌లు కొద్ది సేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. ఇద్దరు కుదురుగా ఆడుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. ధాటిగా ఆడిన స్టబ్స్ 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 31 పరుగులు చేసి అక్షర్ పటేల్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.

**భయపెట్టిన క్లాసెన్..**

తర్వాత వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగి పోయాడు. భారత బౌలర్లపై ఎదురుదాడి దాడి చేస్తూ స్కోరును పరిగెత్తించాడు. అతన్ని కట్టడి చేసేందుకు భారత బౌలర్లు చాలా కష్టపడాల్సి వచ్చింది. విధ్వంసక ఇన్నింగ్స్‌తో అలరించిన క్లాసెన్ వరుస సిక్సర్లతో హోరెత్తించాడు. మరోవైపు డికాక్ 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో 39 పరుగులు చేసి అర్ష్‌దీప్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన క్లాసెన్ 27 బంతుల్లోనే ఐదు భారీ సిక్సర్లు, రెండు ఫోర్లతో 52 పరుగులు చేసి హార్దిక్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టుకు చిరస్మరణీయ విజయం సాధించి పెట్టారు. చివర్లో బుమ్రా, హార్దిక్, అర్ష్‌దీప్‌లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సౌతాఫ్రికాను కట్టడి చేశారు. అర్ష్‌దీప్, బుమ్రాలు చెరో రెండు వికెట్ల తీయగా, హార్దిక్ పాండ్యకు మూడు వికెట్లు దక్కాయి.




**కోహ్లి మెరుపులు..**

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు శుభారంభం లభించలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (9), రిషబ్ పంత్ (0), సూర్యకుమార్ (3)లు విఫలమయ్యారు. అయితే విరాట్ కోహ్లి అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. సౌతాఫ్రికా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న విరాట్ స్కోరును ముందుకు నడిపించాడు. అతనికి అక్షర్ పటేల్ అండగా నిలిచాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన అక్షర్ పటేల్ 4 ఫోర్లు, సిక్సర్‌తో 47 పరుగులు చేశాడు. శివమ్ దూబె (27) తనవంతు పాత్ర పోషించాడు. ఇక అద్భుత బ్యాటింగ్‌ను కనబరిచిన కోహ్లి 59 బంతుల్లో ఆరు ఫోర్లు, రెడు సిక్సర్లతో 76 పరుగులు చేశాడు. దీంతో భారత్ స్కోరు 176 పరుగులకు చేరింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**